teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

వికసిత్ భారత్ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

పదేళ్లలో పేదరికాన్ని జయించిన వారు 25 కోట్ల మంది

దేశ ప్రజలందరికీ కృతజ్ఞతలు : ప్రధాని

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): దేశ ప్రజలు వరుసగా నాలుగోసారి తనను ఆశీర్వదించారని, అందుకు తాను దేశ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వికసిత్ భారత్ తమ లక్ష్యమని, పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని జయించారని ఆయన చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి

మిగతా 2 లో

ములుగు | సంపుటి : 03 | సంచిక : 270 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 5 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో

కీలక పరిణామం

ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ

పార్టీ మార్పుపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని సూచన

వివరణ ఇవ్వడానికి సమయం కోరిన ఎమ్మెల్యేలు

02

రాష్ట్రంలో మొదలైన భానుడి భగభగలు

02

మధ్యాహ్నం వేళ 34 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు

వచ్చే మూడు రోజులు ఉష్ణోగ్రత పెరుగనున్నట్లు సమాచారం

రాబోయే రోజుల్లో పరిస్థితి పట్ల వాతావరణ శాఖ హెచ్చరిక

తెలంగాణ రాష్ట్రంలో భానుడి ప్రతాపం మొదలైంది. మధ్యాహ్నం వేళ ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలను దాటుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

02

తెలంగాణ సీఎం పదవి బీసీలకు ఇవ్వాలి

లోక్ సభలో ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

కులగణన నివేదిక పత్రాలను తగలబెట్టిన తీన్మార్ మల్లన్న

02

సర్వే నివేదిక దొంగ లెక్క

40 లక్షల మంది బీసీలను తగ్గించారని ఆరోపణలు

02

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరణ



సామాజిక, ఆర్థిక కులగణన సర్వేకు అసెంబ్లీ ఆమోదం

దేశ వ్యాప్తంగా కులగణనకు కేంద్రాన్ని కోరుతూ తీర్మానం

అసెంబ్లీలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు తీవ్ర విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సామాజిక, ఆర్థిక కులగణన సర్వేకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది. రేవంత్ తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. కులగణనపై తీర్మానం సందర్భంగా అసెంబ్లీలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ధీటుగా కౌంటర్ ఇచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2 లో

అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

బీసీల విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసన

ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తున్నాం : కేటీఆర్

తెలంగాణ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ అయ్యింది. ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తున్నామన్న కేటీఆర్. బీసీల విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. అయితే బీఆర్ఎస్ వాకౌట్ చేయడంపై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్ అయ్యారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రీజన్ లేకుండా వాకౌట్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై చర్చ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్ ఎస్సీ వర్గీకరణపై

మిగతా 2 లో

బీఆర్ఎస్ పార్టీ విప్‌లను ప్రకటించిన కేసీఆర్

రాజకీయంగా మరింత ఆసక్తి రేపుతున్న విప్‌ల ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): శాసన మండలి శాసన సభలలో బీఆర్ఎస్ పార్టీ విప్ లను పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎట్టకేలకు ప్రకటించారు. శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ను, శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌ను నియమిస్తూ బీఆర్ఎస్

మిగతా 2 లో

కేసీఆర్‌కు ప్రధాని మోడీ సంతాప సందేశం

ఈ మేరకు ప్రధాని మోడీ పీఎంవో నుండి లేఖ విడుదల

02

కేసీఆర్ సోదరి మరణం పట్ల ప్రధాని మోడీ సంతాపం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు ప్రధాని మోడీ సంతాప సందేశం పంపారు. ఈ మేరకు ప్రధాని మోడీ పీఎంవో ఆఫీస్ నుంచి ఒక లేఖ విడుదల చేశారు. ఇటీవల

మిగతా 2 లో

చర్చ పెట్టి చేతులు దులుపుకోవద్దు

విమర్శలు చేయడం కంటే సూచనలు ఇస్తే మంచిది

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వాఖ్యలు

బీసీ మీటింగ్ పెట్టి ఇతర కులాలను తిట్టడం ఏంటి

తీన్మార్ మల్లన్నకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కౌంటర్

అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపుతాం

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గెలుపు ఓటములను ప్రజలు నిర్ణయిస్తారని, వ్యక్తుల కాదన్నారు. మంగళవారం

మిగతా 2 లో

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వేళ.. అరవింద్ కేజ్రీవాల్‌పై కేసు

యమునానది కాలుష్యంపై వ్యాఖ్యలు

హర్యానాలో పోలీసులు కేసు నమోదు

02

రాష్ట్రంలో మొదలైన "భానుడి" భగభగలు

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో భానుడి ప్రతాపం మొదలైంది. మధ్యాహ్నం వేళ ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలను దాటుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మూడు రోజులు పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. రాబోయే 3 రోజులు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఉంటుందని వాతావరణ విభాగం పేర్కొంది. మంగళవారం రాష్ట్రంలో సరాసరి కనిష్ఠంగా 18 డిగ్రీలు, గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్ జిల్లాలో 37డిగ్రీలు, ఖమ్మంలో 37, వరంగల్ 36, హైదరాబాద్ 34.2, మహబూబ్‌నగర్ 36.1, మెదక్‌లో 35.4, నల్లగొండలో 33, నిజామాబాద్‌లో 36 డిగ్రీలు, కరీంనగర్‌లో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి వేడిగాలులు వీస్తున్నాయని,ఆ ప్రభావం వల్లే ఎండ తీవ్రత పెరుగుతోందని వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం రాష్ట్రంలో సరాసరి కనిష్ఠంగా 18 డిగ్రీలు, గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్ జిల్లాలో 37డిగ్రీలు, ఖమ్మంలో 37, వరంగల్ 36, హైదరాబాద్ 34.2, మహబూబ్‌నగర్ 36.1, మెదక్‌లో 35.4, నల్లగొండలో 33, నిజామాబాద్‌లో 36 డిగ్రీలు, కరీంనగర్‌లో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి వేడిగాలులు వీస్తున్నాయని,ఆ ప్రభావం వల్లే ఎండ తీవ్రత పెరుగుతోందని వాతావరణ కేంద్రం పేర్కొంది. మరోవైపు పెరుగుతున్న ఎండ తీవ్రతకు తగ్గట్లుగా మన ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుతం రాత్రి చలి, మధ్యాహ్నం ఎండతో చాలా మంది జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే చిన్న పిల్లలు, వృద్ధులు బయటి ఆహారం జోలికి వెళ్లకపోవడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో నీటి శాతం పెంచే తాజా పండ్లను అధికంగా తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు పానీపూరి, నూనెతో చేసిన వేపుళ్లు, హోటల్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. మెదడు చురుగ్గా ఉండేలా డ్రై ఫ్రూట్లు అధికంగా ఇవ్వాలని చెప్పారు. మజ్జిగ, కొబ్బరి నీరు, రాగి జావ తాగిస్తే మంచిదన్నారు. మాంసాహారానికి బదులుగా శాఖాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.



బీఆర్ఎస్ పార్టీ విప్‌లను ప్రకటించిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

అధినేత కేసీఆర్ ఆదేశాలిచ్చారు. తెలంగాణ రాష్ట్రం మూడో అసెంబ్లీ కొలువుతీరిన 13నెలల పిదప మండలి, శాసన సభలకు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ విప్ లను ప్రకటించడం గమనార్హం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 113స్థానాలకు గాను 64 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా, 39చోట్ల బీఆర్ఎస్ గెలుపొందింది. బీజేపీ 8, మజ్లిస్ 7స్థానాల్లో విజయం సాధించగా, సీపీఐ ఒకచోట గెలుపొందింది. నూతన శాసనసభ్యులతో కొత్త శాసనసభ డిసెంబర్ 9న ఏర్పాటైంది. కుల గణన సర్వే, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం మంగళవారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరుగుతున్న తరుణంలో కేసీఆర్ పార్టీ విప్ లపై ప్రకటన చేయడం చర్చనీయాంశమైంది. అదిగాక కాంగ్రెస్ పార్టీలో చేరిన 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ నేపథ్యంలో శాసనసభ కార్యదర్శి నోటీసులు జారీ చేసిన సందర్భంలో విప్ ల ప్రకటన రాజకీయంగా మరింత ఆసక్తి రేపింది.

సామాజిక, ఆర్థిక కులగణన సర్వేకు అసెంబ్లీ ఆమోదం



మొదటి పేజీ తరువాయి

వర్సెస్ మాజీ మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. కులగణన లెక్కలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని కేటీఆర్ అన్నారు. 2014లో సమగ్ర సర్వే వివరాలు వెబ్ సైట్లో పెట్టామని చెప్పారు. వెబ్ సైట్లో ఉన్న రిపోర్ట్ ఆరోజు చేసిన సమగ్ర కుటుంబ సర్వేనే అని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 51 శాతం. ముస్లిం బీసీలు 10 శాతం కలిపితే ఆనాటి మొత్తం బీసీలు 61 శాతం. 5 శాతం బీసీలను తగ్గించారు. మీ ప్రభుత్వం మీద నమ్మకం లేదు. ప్రత్యేక మైన బిల్లు తీసుకొస్తారని మేము ఆశించాం. కుటుంబ సర్వేచేసినప్పుడు రేవంత్ పాల్గొన్నారా?. 56 శాత ఉన్న బీసీలకు సబ్ ప్లాన్ తెస్తారని ఆశించాం అని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వేను లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ కోసం చేశారని ఫైర్ అయ్యారు. ఆనాడు సర్వేను ఊరు పేరు తెలియన వాళ్లతో చేయించారు. సర్వే రిపోర్ట్ పై ఎందుకు ఆనాడు కేబినెట్ లో చర్చించలేదు. అసెంబ్లీలో పెట్టలేదు. అర్థం పర్థం లేని మాటలతో ప్రయోజనం లేదు. కులగణన సర్వేలో పాల్గొనలేని కేటీఆర్ కు మాట్లాడే హక్కు లేదు. వాళ్లకు మైక్ ఇవ్వొద్దు సభలో మాట్లాడే అర్హత లేదు. వీళ్లు చూపిస్తున్న రిపోర్ట్ ప్రభుత్వ వెబ్ సైట్ లో లేదు. ఆనాడు సర్వే చేసిన ఎనామ్యులేటర్లు ఎవరు?. ఒక్కరోజులోనే రాష్ట్ర మొత్తాన్ని లెక్కించారా?. సమగ్ర సర్వేను వాళ్ల రాజకీయం కోసం వాడుకుంటున్నారు. లేని పోని విమర్శలతో ఉపయోగం లేదని కౌంటర్ ఇచ్చారు రేవంత్.

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వేళ.. అరవింద్ కేజ్రీవాల్‌పై కేసు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మరికొన్ని గంటల్లో ప్రారంభంకానుండగా, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై మంగళవారం కేసు నమోదైంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా యమునానదిలో కాలుష్యంపై ఆయన చేసిన వ్యాఖ్యలపై హర్యానాలో పోలీసులు కేసు నమోదు చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు ఆప్ పార్టీకి చెందిన గుర్తు తెలియని కార్యకర్తలపై హర్యానాలోని కురుక్షేత్ర పరిధిలోని షాహాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బీఎన్ఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు పెట్టారు. హర్యానా ప్రభుత్వానికి వ్యతిరేకంగా, యమునా నదిలో కాలుష్యంపై ఆయన చేసిన వ్యాఖ్యలపై కోర్టు ఆదేశాలకు అనుగుణంగా హర్యానా పోలీసులు కేసు నమోదు చేశారు.

వికసిత్ భారత్ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ప్రజలు తనకు రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడేందుకు 14 సార్లు అవకాశం ఇచ్చారని, అందుకు వారందరికీ తాను ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రధాని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం వికసిత్ భారత్ సంకల్పాన్ని బలోపేతం చేస్తోందని, ప్రజలకు కొత్త ఆశను ఇస్తోందని, స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తాము సకిలీ నినాదాలు ఇవ్వలేదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందించామని వెల్లడించారు. పేదల గుడిసెల్లో ఫొటోలకు ఫోజులిచ్చే వారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడితే వినడం బోరింగ్‌గానే ఉంటుందని ప్రధాని పరోక్షంగా కాంగ్రెస్ పార్టీని విమర్శించారు.

కులగణన నివేదిక పత్రాలను తగలబెట్టిన తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో పబ్లిక్ కమిషన్ ఇచ్చిన కులగణన సర్వే నివేదికను ప్రవేశపెట్టింది. దీనిపై సభ్యులతో చర్చించి సాయంత్రం ఈ నివేదికకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ కు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే చట్ట సభలో ప్రవేశపెట్టిన నివేదిక దొంగ లెక్కలు అని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) కులగణన నివేదికను బీసీ సంఘాలు వ్యతిరేకించాలని సంచలన పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన నివేదిక వాస్తవాలకు భిన్నంగా ఉందని, ఈ సర్వే నివేదికలో 40 లక్షల మంది బీసీలను తగ్గించారని ఆరోపిస్తూ బీసీ కులగణన నివేదిక పత్రాలను ఎమ్మెల్సీ మల్లన్న తగలబెట్టాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను అణగదొక్కడానికి కుట్ర చేస్తున్నారని, అలాగే బీసీల భవిష్యత్తు (బీసీల భవిష్యత్తు)ను సమాధి చేసే నివేదిక అంటూ సంచలన ఆరోపణలు చేశారు. అలాగే ఓట్ల లెక్కలతో పోల్చితే ఈ నివేదికలో అన్ని తప్పులే ఉన్నాయని ఇది పూర్తిగా దొంగ లెక్కలు అన్ని, బీసీ ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచన వీరికి లేదని, ఈ నివేదికపై తాను నిరసన వ్యక్తం చేస్తున్నానని, బీసీల లేక్కలను తక్కువ చేసి చూపించినందుకు నిరసనగా నివేదికను తాను తగలబెడుతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉంటే తీన్మార్ మల్లన్న బీసీ కులగణన నివేదికపై నిన్న మాట్లాడగా అవే వ్యాఖ్యలను మంగళవారం మాజీ మంత్రి కేటీఆర్ అసెంబ్లీ సమావేశంలో గుర్తు చేశారు. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే తప్పుల తడక అని కాంగ్రెస్ ఎమ్మెల్సీనే చెబుతున్నాడని కేటీఆర్ గుర్తు చేయడం అసెంబ్లీలో చర్చకు దారితీసింది.

బీసీ మీటింగ్ పెట్టి ఇతర కులాలను తిట్టడం ఏంటి

మొదటి పేజీ తరువాయి

కోమటిరెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో ఈ విషయమై మాట్లాడారు. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ బీ ఫాం నాకే ఇచ్చారు. అప్పుడుపెద్ద ర్యాలీ చేశాం. మంత్రిగా ఉండి జిల్లాలో ఎమ్మెల్సీ ఓడిపోవాలని ఎవరైనా కోరుకుంటారా. బీసీ మీటింగ్ పెట్టి మల్లన్న ఇతర కులాలను తిట్టడం ఏంటి. బీసీల కోసం కాంగ్రెస్ గొప్ప నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ బీ ఫాం మీద గెలిచిన తీన్మార్ మల్లన్న మాపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారు. మల్లన్న నన్ను తిడితే స్వాగతిస్తా. కానీ ఎవరైనా సరే ఒక కులాన్ని తిట్టడం కరక్ట్ కాదు. ఇక కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు ఆస్తులు రాయాలంటే ఒక పుస్తకం కావాలి. అందుకే కులగణన సర్వేలో కవిత మినహా కేసీఆర్ ఫ్యామిలీ పాల్గొనలేదు. అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపుతాం. కేంద్రం ఓకే అంటే ఓకే లేదంటే మా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తాం. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెలలోనే మరో రోజు సభ పెడుతాం'అని కోమటిరెడ్డి తెలిపారు.

తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు?

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే యోచనలో టీపీసీసీ ఉంది. త్వరలో తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు ఇచ్చేందుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. తీన్మార్ మల్లన్నపై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు నాయకులు, కార్యకర్తల నుంచి వస్తున్న ఫిర్యాదులు వచ్చాయి. ఇటీవల మల్లన్న ఓ బహిరంగ సభలో బీసీ కులగణన సహా పలు అంశాలపై పార్టీ విధానాలకు విరుద్ధంగా మాట్లాడిన విషయం తెలిసిందే.

కేసీఆర్‌కు ప్రధాని మోడీ సంతాప సందేశం

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ సోదరి (అక్క) చీటి సకలమ్మ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం ప్రకటించారు. కేసీఆర్ సోదరి మరణం గురించి మరణ వార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని లేఖలో పేర్కొన్నారు. ఈ అనుకోని ఘటన ఎంతో బాధకు గురిచేసిందని, కుటుంబ సభ్యులకు తీరని లోటుగా మిగిలిపోతుందని తెలిపారు. సోదరి మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్‌కి వారి కుటుంబ సభ్యులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాగా, మాజీ సీఎం కేసీఆర్ సోదరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. చీటి సకలమ్మ మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పలువురు రాజకీయ నేతలు సంతాపం తెలిపారు. ఇక కేసీఆర్ తన సోదరిని కడసారి చూసుకునేందుకు ఫాంహౌస్ వీడి ఆమె ఇంటికి చేరుకుని ఘన నివాళులు అర్పించారు. హరీశ్‌రావు, కేటీఆర్, కవిత సైతం సకలమ్మ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించారు. సకలమ్మ కుటుంబ సభ్యులను బంధువులను కేసీఆర్ ఓదార్చారు. కాగా, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సకలమ్మ(82) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి, ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర గ్రామం. ఆమె భర్త హన్మంతరావు గతంలోనే మృతి చెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి 2025, ఫిబ్రవరి 4న నోటీసులు జారీ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ సెక్రటరీ పార్టీ మార్పు వ్యవహారంపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు అందుకున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వడానికి సమయం కావాలని కోరారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైన విషయం తెలిసిందే. దీంతో కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాకపోవడంతో బీఆర్ఎస్ సుప్రీంకోర్టు మెట్లు ఎక్కింది. ఈ మేరకు బీఆర్ఎస్ పిటిషన్ పై విచారణ చేపట్టిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ మంగళవారం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు.

తెలంగాణ సీఎం పదవి బీసీలకు ఇవ్వాలి

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): లోక్ సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కుల గణన గురించి గొప్పగా చెప్పే రాహుల్ గాంధీ తెలంగాణ సీఎం పదవి బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే, మిగిలిన ఆరు మంత్రి పదవులు కూడా బీసీలకే ఇవ్వాలన్నారు. సగం జనాభా ఉన్న బీసీలకు రెండే మంత్రి పదవులు ఇచ్చి జబ్బలు చాచుకుంటున్నారని సెటైర్లు వేశాడు. తెలంగాణ మంత్రివర్గంలో మైనారిటీ ఎందుకు లేరో చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఏనుగు లక్ష్మణ కవి పద్యం ఉదహరించారు ఎంపీ రఘునందన్ రావు.

ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజించుదురు విఘ్నాయత్తులై మధ్యములు
ధీరుల్ విఘ్ను నిహన్య మానులగుచున్ ధ్రుత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్ ఇక, ప్రధాని మోడీ మాటలు నిజం చేస్తాడు. రాహుల్ మాటలు మాత్రమే చెప్తాడు అని రాఘునందన్ రావు తెలిపారు. మోడీ క్యాబినెట్ లో 27 మంది ఓబీసీ, 8 మంది దళిత, 8 మంది మహిళా మంత్రులు, ఐదుగురు మైనారిటీ మంత్రులు ఉన్నారని తేల్చి చెప్పారు. అలాగే, తెలంగాణ రాష్ట్రానికి ఏమీ రాలేదంటూ పత్రికల్లో రావడం బాధాకరం. ఒక్క ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకే రూ. 20 వేల కోట్లకు పైగా ఇచ్చింది మోడీ సర్కారు అని ఆయన వెల్లడించారు. రైతులకు, ఉపాధి హామీ లాంటి పథకాలకు బడ్జెట్ పెంచిన ఘనత మోడీ ప్రభుత్వానిదే మధ్య తరగతి ప్రజల గోడు విన్నది కేవలం నరేంద్ర మోడీని అని మెదక్ ఎంపీ రాఘునందన్ రావు చెప్పుకొచ్చారు.

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల అయింది. 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను కార్పొరేటర్లు ఎన్నుకోనున్నారు. బల్దియా పరిధిలో మొత్తం 150 కార్పొరేటర్లకు గాను ప్రస్తుతం 146 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు అధికారులు. ఇక, 18వ తేదీన నమోదైన నామినేషన్లు స్క్రూటినీ చేయనున్నారు. ఆ స్క్రూటినీ తరువాత 21 తేదీ వరకు నామినేషన్లు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. అయితే, 25వ తేదీన జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో పోలింగ్ జరగనుంది. అయితే, ఈ నెల 25వ తేదీన సాయంత్రం కౌంటింగ్ చేసి రిజల్ట్స్ ప్రకటించనున్నారు అధికారులు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో బలాబలాలు మారడంతో ఆసక్తిగా మారిన స్టాండింగ్ కమిటీ ఎన్నిక. గతంలో బీఆర్ఎస్- ఎంఐఎం పార్టీలు కలిసి స్టాండింగ్ కమిటీ సభ్యులను పంచుకున్నారు. ఇక, ప్రస్తుతం మేయర్, డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ లో జాయిన్ కావడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

మొదటి పేజీ తరువాయి

తాము స్పష్టంగా ఉన్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై పోరాడిన వాళ్లను అభినందిద్దామని చెప్పారు. వర్గీకరణపై కాంగ్రెస్ పోరాడినట్లు చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. వర్గీకరణ అంశంలో నిజాయితీని బీఆర్ఎస్ గుర్తించిందన్నారు. ఎస్సీ,ఎస్టీలకు 12 లక్షలు ఇస్తామన్నారు ఏమైందని ప్రశ్నించారు. రాబోయే బడ్జెట్ లో అంబేద్కర్ అభయహస్తానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు.చేవేళ్ల సభలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఎప్పటి నుంచి అమలుచేస్తారని ప్రశ్నించారు. బీసీల వైఖరిపై ప్రభుత్వ తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని అన్నారు కేటీఆర్.

చర్చ పెట్టి చేతులు దులుపుకోవద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): కులగణనపై అసెంబ్లీలో చర్చ పెట్టి చేతులు దులుపుకోవద్దని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై అనేక అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. సర్వేను సభలో పెట్టడంపై ఉద్దేశం ఏంటో చెప్పాలన్నారు. సుమారుగా 3 లక్షలకు పైగా కుటుంబాలు సర్వేలు పాల్గొనలేదని ప్రభుత్వం ఏదైనా పనిచేస్తే విమర్శలు రావడం సాధారణం అని పేర్కొన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడం కంటే సూచనలు ఇస్తే మంచిదని సూచించారు. కులగణన జాబితాను గ్రామాల వారీగా ఏర్పాటు చేసి మిగిలిపోయిన వారి పేర్లను నమోదు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రీ సర్వే చేయాలంటే అది ఎప్పటికీ అయిపోదని 2014 సర్వేతో ఈ సర్వేను పోల్చకూడదని కోరారు. ఒక్క రోజులో హడావిడి చేసిన సర్వేకు.. ఈ సర్వేకు చాలా తేడా ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్లు ఎంత పెంచుతారో వెల్లడించాలని.. లేదంటే ఈ సర్వే కాగితాలకే పరిమితం అవుతుందని చెప్పారు. ఎంత పెంచినా ప్రాక్టికల్‌గా ఉండాలన్నారు.

భూభారతి చట్టంపై సమగ్ర విశ్లేషణ

ఈ చట్టంలో కొత్తగా రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ సమయాలలో భూమి యొక్క మ్యాప్ కచ్చితంగా జతచేయాలని నిబంధన పెట్టడం జరిగింది.



భూహక్కుల రికార్డుల తయారీ మరియు నిర్వహణ[సెక్షన్-4]

సబ్ సెక్షన్-1: ప్రభుత్వం ప్రతి గ్రామంలోని అన్ని భూములపై హక్కుల రికార్డును ఎప్పటికప్పుడు రెవెన్యూ అథారిటీ ద్వారా తయారు చేసి,తాజాగా నిర్దేశించిన విధంగా నిర్వహించవచ్చు.

సబ్ సెక్షన్-2: ప్రభుత్వం నోటిఫై చేసిన తేదీ నుండి సూచించబడిన రూపంలో వివరాలను కలిగి ఉన్న అబాది(ఇంటి స్థలం) మరియు వ్యవసాయేతర(గ్రామ కంఠం) భూముల కోసం ప్రత్యేక హక్కుల రికార్డును తయారు చేయాలి, ఎప్పటికప్పుడు ఆధునికరిస్తూ నిర్వహించాలి.

సబ్ సెక్షన్-5: భూ హక్కుల రికార్డులో చేర్చిన వివరాలు సరిదిద్దడానికి సంబంధిత అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.ఆ అధికారి, నిర్దేశించిన విచారణ తర్వాత, అటువంటి దరఖాస్తుపై తన నిర్ణయాన్ని తెలియజేయవచ్చు మరియు అటువంటి నిర్ణయానికి అనుగుణంగా హక్కుల రికార్డును సరిచేయవచ్చు.

సబ్ సెక్షన్-6: చట్టబద్ధంగా భూమి సాగు చేసుకునే వ్యక్తి, ఆ భూమికి సంబంధించిన వివరాలు గతంలో నమోదు చేయకపోతే, కొత్తగా నమోదు చేయడానికి సంబంధిత అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు. రెవెన్యూ అధికారి విచారణ తర్వాత, అటువంటి దరఖాస్తుపై తన నిర్ణయాన్ని తెలియజేయవచ్చు మరియు అటువంటి నిర్ణయానికి అనుగుణంగా హక్కుల రికార్డును సరిచేయవచ్చు

సాదా బైనామ [సెక్షన్-6]

ఈ చట్టంలో లేదా ప్రస్తుతం అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టంలో ఉన్న దానితో సంబంధం లేకుండా, 02-06-2014 కి ముందు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా మరియు పన్నెండు సంవత్సరాలకు పైగా సాగు చేసుకున్నట్లు రుజువు చేస్తూ, సాదా బైనామా దరఖాస్తు 12-10-2020 నుండి 10-11-2020 వరకు సమర్పించినట్లయితే, ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా, క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులను ప్రాసెస్ చేయాలని ఆదేశించవచ్చు.

మ్యుటేషన్ : మ్యుటేషన్ విధానాన్ని సెక్షన్-7,8 లలో వివరించారు .సెక్షన్-7 లో వీలునామా,వారసత్వ మ్యుటేషన్ అధికారాన్ని తహసిల్దార్ కు ఇవ్వడం జరిగింది. సంబంధిత వారసులు నిర్దేశించిన రుసుము వెబ్ సైట్ ద్వారా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి దాన్ని తహసిల్దార్ పరిశీలించి విచారించి సంబంధిత హక్కులు జారీ చేస్తారు.సెక్షన్ 8 లో కోర్టుల ద్వారా జారీ చేయబడిన ఆదేశాలు మరియు ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలియజేసే ఆదేశాలు మ్యుటేషన్ అధికారాన్ని రెవెన్యూ డివిజన్ అధికారికి ఇవ్వడం జరిగింది.

అప్పీల్ అధికారం సెక్షన్ -15:

అప్పీల్ ను మూడు విధాలుగా విభజించారు:

(ఏ)ఆదేశాలు జారీ చేసిన అధికారి తహశీల్దార్ అయితే రెవెన్యూ డివిజనల్ అధికారి

బి) ఆదేశాలు జారీ చేసిన అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి అయితే జిల్లా కలెక్టర్బీ లేదా

(సి) ఆదేశాలు జారీ చేసిన అధికారి జిల్లా కలెక్టర్ అయితే, ల్యాండ్ ట్రిబ్యునల్స్ కు.

ఏ .తహశీల్దార్ లేదా సబ్-రిజిస్ట్రార్ భూహక్కుల రికార్డులో సెక్షన్-15 లో చెప్పిన విధంగా, హక్కుదారుల దరఖాస్తు మేరకు సవరణ చేయడానికి నిరాకరించినా, ఆ ఆదేశాన్ని పంపిన తేదీ నుండి 60 రోజులలోపు రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పీల్ చేయాలి.

బి .రెవెన్యూ డివిజనల్ అధికారి అప్పీల్ మేరకు హక్కుల రికార్డులో సవరణ చేసినా, సవరణను తిరస్కరించినా, ఆ ఆదేశాన్ని పంపిన తేదీ నుండి 60 రోజులలోపు జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేయాలి.కొన్ని సందర్భాల్లో 30 రోజుల వ్యవధిలోపు జిల్లా కలెక్టర్ ముందు రెండవ అప్పీల్ దాఖలు చేయవచ్చు మరియు దానిపై జిల్లా కలెక్టర్ నిర్ణయం తుది నిర్ణయం అవుతుంది.

సి .జిల్లా కలెక్టర్ అప్పీల్‌లో జారీ చేసిన ఉత్తర్వులపై, ఆ ఉత్తర్వులు అందిన తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోపు ల్యాండ్ ట్రిబ్యునల్ ముందు అప్పీల్ దాఖలు చేయవచ్చు మరియు దానిపై ల్యాండ్ ట్రిబ్యునల్ నిర్ణయం తుది నిర్ణయం.

భూధార్ [సెక్షన్-9]: ఈ చట్టంలో కొత్తగా "భూధార్"ను ప్రభుత్వం సెక్షన్-9 ద్వారా ప్రవేశపెట్టింది. దీనిని కేంద్ర ప్రభుత్వం 2021లో యూనిక్యూ ల్యాండ్ పార్సెల్ ఐడెంటిఫికేషన్ నెంబర్ (ULPIN)ను భూధార్ గా సర్వే చేయబడిన ప్రతి భూభాగాన్ని ప్రత్యేకంగా గుర్తించేందుకు 14-అంకెల ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ను,భూభాగం యొక్క రేఖాంశం మరియు అక్షాంశ కోఆర్డినేట్‌ల ఆధారంగా కేటాయిస్తారు. ఇది డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునీకరణ కార్యక్రమం (DILRMP)లో భాగంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది.ఇందులో రెండు రకాల భూధార్ కార్డులు ఇస్తారు.శాశ్వతం మరియు తాత్కాలిక భూధార్ సంఖ్యలు ఇవి భూమి ఉన్న భౌగోళిక స్థానం గుర్తించడానికి ఉపయోగిస్తారు. అదేవిధంగా ఒక పట్టాదారుడు ఎన్ని చోట్ల భూమి కలిగి ఉన్న ఒకే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుంది

పట్టాదార్ పాస్ బుక్ సెక్షన్-10(2):

పైన సెక్షన్లలో పేర్కొన్న విధంగానే కాకుండా ఎవరైనా దరఖాస్తు చేసిన లేదా సుమోటో ద్వారా తహశీల్దార్ లేదా సంబంధిత అధికారి, నిర్దేశించబడిన విధానాన్ని అనుసరించడం ద్వారా, సంబంధిత వివరాలతో మరియు నిర్దేశించబడిన రూపంలో హక్కుల రికార్డుకు అనుగుణంగా పట్టాదార్ పాస్ బుక్ ను జారీ చేయాలి మరియు ఇందులో నిర్దేశించబడిన తేదీ నుండి సర్వే / సబ్-డివిజన్ మ్యాప్ ఉంటుంది.

రుణాల మంజూరు సెక్షన్-10(6-8) : రుణాలు మంజూరు చేసే బ్యాంకులు కానీ ఇతర ఏజెన్సీలు రుణం మంజూరు చేయడానికి భూమి ఎలక్ట్రానిక్ మరియు నకలు పత్రాలను మాత్రమే తీసుకోవాలి భౌతిక పట్టాదార్ పాస్ బుక్ ను సమర్పించమని సంబంధిత రైతులపై ఒత్తిడి చేయరాదు.ఏదైనా రుణం రికవరీ కాకపోతే, బ్యాంకులు,క్రెడిట్ ఏజెన్సీ రుణాన్ని తిరిగి వసూలు చేయాలనీ కలెక్టర్‌కు దరఖాస్తు చేయాలి. కలెక్టర్ కు అటువంటి అభ్యర్థన అందిన తర్వాత, ఋణాన్ని రెవెన్యూ డిపార్ట్‌మెంట్ భూ రెవెన్యూ బకాయిలుగా వసూలు చేయడానికి బాధ్యత వహిస్తుంది మరియు వసూలు చేసిన మొత్తాన్ని బ్యాంకు, క్రెడిట్ ఏజెన్సీకి చెల్లించాలి.

గ్రామ కంఠాలు సెక్షన్-13:

సెక్షన్(4-8) ప్రకారం కొత్తగా నమోదు చేసిన హక్కుల రికార్డును గ్రామ రెవెన్యూ రికార్డులలో ఎలక్ట్రానిక్‌గా చేర్చవచ్చు, సందర్భాన్ని బట్టి సవరణలకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా సర్వే నంబర్‌లను అవసరమైనన్ని ఉపవిభాగాలుగా విభజించవచ్చు మరియు సర్వే మ్యాప్‌లను మార్చవచ్చు.

ల్యాండ్ ట్రిబ్యునల్స్ సెక్షన్-14 : ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ల్యాండ్ ట్రిబ్యునళ్లను ఏదైనా ఒక ప్రాంత కోసం ఏర్పాటు చేయవచ్చు.

ల్యాండ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడే వరకు లేదా ల్యాండ్ ట్రిబ్యునల్‌లో ఖాళీ ఉన్నప్పుడు, భూ పరిపాలన కమిషనర్ ల్యాండ్ ట్రిబ్యునల్‌గా పరిగణించబడతారు.

ఉచిత న్యాయ సహాయం సెక్షన్-15(8) : ప్రభుత్వం, ట్రిబ్యునల్ లేదా అప్పీలేట్ అధికారి ముందు అప్పీల్ దాఖలు చేసే స్థితిలో లేని రైతులకు ఉచిత చట్టపరమైన న్యాయ సేవలను అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవచ్చు.

చట్టం ఉల్లంఘించినచో శిక్షలు సెక్షన్-20 : తహసిల్దార్ ప్రభుత్వ భూమికి సంబంధించి మోసపూరితంగా పట్టాదార్ పాస్ బుక్ జారీచేసినచొ కమిషనర్ పట్టాదార్ పాస్ బుక్ రద్దు చేసి,భూమిని చట్టప్రకారం తిరిగి స్వాధీనం చేసుకుంటాడు మరియు వర్తించే చట్టాల ప్రకారం బాధ్యులపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించడంతో పాటు తహశీల్దార్ మరియు సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి హక్కుల రికార్డును తారుమారు చేస్తే లేదా మోసపూరితమైన ఉత్తర్వును జారీ చేస్తే, వర్తించే చట్టాల ప్రకారం క్రిమినల్ ప్రాసిక్యూషన్‌తో పాటు ప్రభుత్వసేవల నుండి తొలగించడం జరుగుతుంది.

అదేవిధంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సేవల పునరుద్ధరిస్తూ గ్రామ రెవెన్యూ అధికారుల నియామకం చేస్తామని ప్రభుత్వం చెప్తుంది మరియు 11 కాలమ్ లతో పహానీల పునరుద్ధరణ మరియు అనుభవదారు కాలాన్ని చేర్చడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టం అమలులోకి రావాలి అంటే మరి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ చట్టంకు సంబంధించి నియమ నిబంధనలు, అధికారాల బదిలీ నిర్ణయించి ప్రభుత్వ గెజిట్ విడుదల తర్వాత చట్టం అమలు పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

అధికారులపై సద్భావనతో విచారణ నుండి రక్షణ సెక్షన్-19 : ఏదైనా హక్కుల రికార్డులో చేసిన ఎంట్రీకి సంబంధించి లేదా అలాంటి ఎంట్రీని తొలగించడం లేదా సవరించడం గురించి ఏ ప్రభుత్వ అధికారిపైనా ఎటువంటి దావా వేయకూడదు.ఈ చట్టం ప్రకారం ఏ ప్రభుత్వ అధికారి అయినా నిజాయితీగా మరియు సద్భావనతో తీసుకున్న చర్యలపై ఎటువంటి క్రిమినల్ చర్య తీసుకోకూడదు.

రివిజన్ సెక్షన్-16 - కమిషనర్ స్వయంగా లేదా ఇతరులు దరఖాస్తు చేయడం ద్వారా,ప్రభుత్వానికి సంబంధించిన భూములు,ఎండోమెంట్లు, వక్ఫ్ లేదా భూదాన్ భూములు అసైన్ చేయబడినప్పుడు లేదా లావుని భూములు లేదా ప్రభుత్వం నోటిఫై చేసిన ఏదైనా ఇతర కేటగిరీ భూమికి సంబంధించిన హక్కుల రికార్డును మోసపూరితంగా రాష్ట్ర లేదా కేంద్ర చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా మార్చినప్పుడు, ఏదైనా హక్కుల రికార్డుకు సంబంధించి ఏదైనా రికార్డ్ లేదా అప్పీలేట్ అథారిటీ రికార్డును కోరడం మరియు పరిశీలించే అధికారం భూపరిపాలన కమిషనర్‌కు ఇవ్వడం జరిగింది. అటువంటి ఏదైనా నిర్ణయం, ఉత్తర్వు రద్దు చేయాలి లేదా సంబంధిత అధికారికి పునఃపరిశీలన కోసం పంపాలి.బాధితుడైన వ్యక్తికి ముందస్తు నోటీసు ఇచ్చి, సమాధానము చెప్పే అవకాశం కూడా కల్పించాలి.

రాజేందర్ యాదవ్ బండి
న్యాయవాది MA.JMC.LLB
9704044185

నులిపురుగులను నిర్మూలిద్దాం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగా నిర్వహించాలని డిఎంహెచ్వో డాక్టర్ మధుసూదన్ అధికారులను ఆదేశించారూ. ఎం ఓ లు డాక్టర్లు సూపర్వైజర్లు జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు జాతీయ నులిపురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు ఈ మాత్రలు పంపిణీ చేయాలన్నారు ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలో విద్యార్థులకు మాత్రలు వేయాలని తెలియజేశారు ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మాత్రలు వేయాలన్నారు నులిపురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లవారికి నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలన్నారు తప్పిపోయిన పిల్లలకు 17వ తేదీన ఈ మాత్రలు వేయాలన్నారు. 0 నుండి 19 సంవత్సరాల పిల్లలు 69 652, అంగన్వాడి సెంటర్లు 18 375. స్కూల్ పిల్లలు 46 330 కాలేజ్ పిల్లలు 33 73, వీరందరికీ నులిపురుగు నివారణ మాత్ర అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశలు 413 మంది ఏ ఎన్ ఎం లు 140 మంది అంగన్వాడి సెంటర్లు 604. ఎంఎల్ హెచ్పి లు 51 ఎం ఓ లు 20, సూపర్వైజర్లు 28, ఆర్ బి ఎస్ కే టీం 4, 108 వెహికల్స్ పనిచేస్తాయని తెలియజేసినారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ బ్యాంకింగ్ పరీక్ష కోసం వంద రోజుల ఉచిత శిక్షణ

జనగామ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం వంద రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్న స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. ఎంపీవీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన అర్హత గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in ఆన్ లైన్ ద్వారా ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోగలరు. అయితే తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000/- లోపు ఉండాలి. ఎంపిక విధానం ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా, అలాగే రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు ఉంటుందని, ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుంది. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-24071178 నెంబర్లను సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ వెల్లడించారు.

ఎస్హెచ్ఆర్సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొంగరపు జనార్దన్‌రెడ్డి

నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎస్ హెచ్ ఆర్ సి) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొంగరపు జనార్దన్ రెడ్డిని నియమిస్తూ హైదరాబాదులో జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారని జిల్లా అధ్యక్షులు వడ్డేక అనిల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్సిష్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఏర్పడిన ఎస్హెచ్ఆర్సిని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, జిల్లా అధ్యక్షులు అనిల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను నిజాయితీగా నిస్వార్థంగా నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.

మినీ మేడారం జాతరకు ఈ నెల 9 నుండి 16 వరకు ప్రత్యేక బస్సులు

రీజనల్ మేనేజర్ విజయభాను

ములుగు జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మేడారం నందు జరుగు మినీ మేడారం జాతరకు తేదీ ఫిబ్రవరి 09 నుండి ఫిబ్రవరి 16 వరకు టీజీఎస్ఆర్టీసీ తరఫున హన్మకొండ నుండి మేడారం కు 100 బస్సులు 400 ట్రిప్స్ ఉదయం 6.00 గంటల నుండి నడపబడున్నాయని రీజనల్ మేనేజర్ విజయభాను తెలిపారు. అలాగే మినీ మేడారం జాతర ఐలాపూర్ నకు ఫిబ్రవరి 09 ఆదివారం నుండి ఫిబ్రవరి 16 ఆదివారం వరకు బస్సులను మేడారం నుండి ఐలాపూర్ వయా ఊరట్టం కొండాయి మీదుగా మూడు బస్ లు, మేడారం నుండి ఐలాపూర్ వయా చిన్న బోయినపల్లి కొండాయి మీదుగా మూడు బస్సులు నడుస్తాయి. ఇట్టి సౌకర్యంను ప్రజలు ఉపయోగించు కోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రయాణికులకు రద్దీకి అనుకూలంగా మరిన్ని బస్సులను కూడా పెంచగలమని ఈ సందర్భంగా తెలిపినారు.

ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

ములుగు జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృత ప్రచారం గావించి ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు "ఆశా డే "సందర్భంగా రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలను మరియు ఆరోగ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఆషాడను సందర్శించి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శనగపించినప్పుడు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో ఉన్న ఆందోళన అనుమానాలు అనుమానాలను నివృత్తి చేస్తూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకునేటట్లు చేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ మాతా శిశు సంరక్షణ మరియు పోషకాహార కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల లోపు చేయించి, గర్భిణీ స్త్రీలకు నాలుగు(4) వైద్య పరీక్షలను చేయించి ప్రభుత్వ ఆసుపత్రులలో నే ప్రసవాలు అయ్యేటట్లు పనిచేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో గాలి ద్వారా మరియు తుంపర్ల ద్వారా క్షయ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, దాన్ని అరికట్టాలంటే ప్రతి ఆశా కార్యకర్త 10 తెమడ శాంపిల్ పరీక్షలు చేయించి ,వ్యాధిని గుర్తించి, సకాలంలో చికిత్సను అందిస్తే క్షయ వ్యాధిని నియంత్రించ వచ్చని ఆశా కార్యకర్తలకు డి. ఎం .ఎం. హెచ్. ఓ. డాక్టర్ గోపాలరావు రావు సూచించారు. ఈనెల చివరాంతం వరకు అసంక్రమిక వ్యాధులైన హైపర్ టెన్షన్, మధుమేహము స్క్రీనింగ్ పరీక్షలను 100 శాతం చేయాలనీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్. పవన్ కుమార్, రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. ప్రసాద్, డాక్టర్. నాగ అన్వేష్, డెమో సంపత్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు , ఎం సి హెచ్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్ భూపాల్ రెడ్డి ,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్, సూపర్వైజర్స్ దేవేందర్, నిర్మల మేరీ ,దేవమ్మ ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నెల 7 నుండి 9వ కాళేశ్వరంలో కుంభాభిషేకం మహోత్సవాలు

భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7వ తేది 9వ తేదీ వరకు నిర్వహించనున్న కుంభాభి షేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కుంభాభి షేకం మహోత్సవాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలీస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వరకు మరియు బస్టాండ్ వద్ద గల దేవస్థానం ఆర్చి గేటు నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ముందుగల ఆర్చ్ గేట్ వరకు మరియు దేవస్థానం బయట ఆవరణ మొత్తం ప్రత్యేక స్వీపర్లను నియమించి ప్రతిరోజు పారి శు ద్య కార్యక్రమాలు చేపట్టాకని సూచించారు. కుంభాభిషేకం జరుగు (3) రోజులు ప్రధాన ఘాట్ మరియు విఐపి ఘాట్ వరకు మొత్తం ప్రత్యేక పారిశు ద్య కార్మికులను నియమించి పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. 5వ తేదీ నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించాలని తెలిపారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రహదారిపై ప్రమాదకరముగా ఉ న్న గుంతలను పూడ్చాలని సూచించారు. 7 నుండి 9 వ తేదీ వరకు 3 రోజులు అత్యవసర వైద్య సేవలు నిమిత్తము అన్ని సదుపాయములతో కూడిన మెడికల్ క్యాంపు పాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో ముందు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నది వద్ద మరియు దేవస్థాన ప్రాంగణములో భక్తులకు మంచినీటి వసతికి గాను ఆర్.ఓ. వాటర్ డ్రమ్ముల ద్వారా మంచినీటి సౌకర్యాలు కల్పన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ వెనుక భాగంలో గల మరుగు దొడ్లను వినియోగం లోకి తేవాలని ఆదేశించారు. పోలీస్ శాఖ 3 రోజులు శాంతి భద్రతల నిర్వహణ మరియు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 9వ తేదీ ఉదయం 10.42 గంటలకు కుంభాభిషేకం చేయుటకు పీఠాధిపతులు, వేద పండితులు, విఐపిలు గోపురాల పైకి మరియు ప్రధాన దేవాలయముల పైకి వెళ్లాల్సి ఉన్నదని ఆ సమయంలో రద్దీ తో భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మత్స్య శాఖ ద్వారా గోదావరినది వద్ద 10 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. ప్రమాదకరమైన స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరికల ఎర్ర జెండాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిమాపక వాహనము ద్వారా నీటితో ఆలయ 4 గోపురములు శుద్ధీకరణ చేయాలన్నారు.. నీటి పారుదల శాఖ గోదావరి నదిలో డేంజర్ జోన్లను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తాత్కాలిక నీటి షవర్లను వృద్ధుల, చిన్న పిల్లల సౌకర్యార్థమై ఏర్పాటు చేయాలని తెలిపారు. స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా కుంభాభిషేకం జరుగు 3 రోజులు వివిధ ప్రాంతముల నుండి కాళేశ్వరమునకు ప్రత్యేక ఆర్.టి.సి.బస్సుల సౌకర్యము ఏర్పాటు చేయాలన్నారు. కుంబాభిషేకం జరుగు 3 రోజులు కాళేశ్వరము గ్రామమునకు మరియు దేవాలయమునకు 24 గంటలు నిరాటంకముగా విద్యుత్ సౌకర్యము కల్పించాలని సూచించారు. ప్రత్యాన్మయ సరఫరాకు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నదిలో స్నాన ఘట్టాల వద్ద ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక అధికారులను సిబ్బందిని ఏర్పాటు చేసి తగు చర్యలు జాగ్రత్తల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ప్రమాదాలు జరుగకుండా ఉండుటకు ఇసుక లారీలను నియంత్రణ చేయాలని సూచించారు. దేవాలయాన్ని వైద్యుద్ధీ కరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోస్టర్స్ ,కరపత్రములు, ఆహ్వాన పత్రికలు, ఫ్లెక్సీలు ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం మరియు విధులు నిర్వహించే సిబ్బందికి, వాలంటీర్లకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసర ప్రాంతములలో టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు అర్చక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పీఠాధిపతులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏ ఎస్పి బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఏ మల్చూర్ నాయక్, వైద్యాధికారి డా మధు సూధన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏర్పాట్లు ను అడిగి తెలుసుకుని, ప్రిన్సిపల్ సెక్రెటరీ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉచిత అన్నదానం వద్ద భకుల రద్దీ నియంత్రణకు క్యూ పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా

మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రానున్న శాసనమండలి, (ఎమ్మెల్సీ) పంచాయితీ,ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణ,తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని (482) గ్రామపంచాయతీలు, (4110) వార్డుల వారీగా ఓటరు జాబితా సవరణలు అభ్యంతరాలు గ్రామపంచాయతీ, వార్డు పోలింగ్ బూత్ లు, వివిధ అంశాలపై వారితో చర్చించి సలహాలు, సూచనలు తీసుకున్నారు. జిల్లాలోని రెండవ ఓటరు సవరణ జాబితా ఓటరు సవరణలపై ఈరోజు రేపు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి వివరాలను సేకరిస్తామన్నారు, అలాగే జిల్లాలోని (193) ఎంపీటీసీల స్థానాల వివరాల గురించి చర్చించారు, ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల ఆదేశాల మేరకు షెడ్యూలు ప్రకారము జిల్లాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, భారత రాష్ట్ర సమితి నుండి మారినేని వెంకన్న, సిపిఐ పెరుగు కుమార్, కలెక్టరేట్ సూపర్డెంట్ మదన్ మోహన్ పాల్గొన్నారు.

క్యాన్సర్ పై పోరాటం వ్యక్తిగతమే కాదు, మనందరి బాధ్యత

జనగామ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ప్రపంచ క్యాన్సర్ జిల్లా దినోత్సవాన్ని, లీగల్ సర్వీసెస్ అథారిటీ జనగాం వారి ఆధ్వర్యంలో మాత శిశు ఆరోగ్య కేంద్రం, జనగాం నందు నిర్వహించి, క్యాన్సర్ పై అవగాహన పెంచడం, రోగ నిర్ధారణ, నివారణ మరియు చికిత్సలో పురోగతి పై అవగాహన ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు గౌరవ సేనియర్ సివిల్ జడ్జి సి. విక్రం, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను మరియు నివారణ మార్గాలను, ఆరోగ్యకర జీవన శైలి అనుసరించడం మంచి ఆహారం మరియూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం. కాలుష్య పరిసరాలను నివారించడం, కాన్సర్ రోగులకు మానసిక, ఆర్థిక మరియూ సామాజిక మద్దతు అవసరం, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు ధైర్యం ఇవ్వాలని తెలియజేశారు. తదుపరి, డాక్టర్ కే.మల్లిఖార్జున్ రావు డిఎం అండ్ హెచ్ఓ, జనగాం మాట్లాడుతూ కాన్సర్ యొక్క ముఖ్య లక్షణాలు అయిన శరీరంలో ఏదయినా భాగంలో గడ్డలు కనిపించటం, శరీర బరువు ఆకస్మికంగా తగ్గడం, అసాధారణ రక్త స్రావం మరియూ ఇతర లక్షణాలను వివరించారు. మహిళలలో గర్భాశయ కాన్సర్ లను ప్రత్యేక పరీక్షలను జరిపి గుర్తిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.గోపాల్ రావు ,మెడికల్ సూపరింటెండెంట్ జిజిహెచ్, మెడికల్ సూపరింటెండెంట్ ఎంసిహెచ్, జనగాం, మరియు ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బంది, అవుట్ పేషెంట్ లు మరియూ సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధి

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయి లో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. మంగళవారం హసన్ పర్తిలోని టిటిడిసిలో డిఆర్డిఏ, ఎంపీడీవోలు కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం అందుకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం 2.91 లక్షల పని దినాలను అధిగ మించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకొని కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం మున్నగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని అందుకు గాను ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనువాస్, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

న్యూ లైఫ్ సొసైటీను సందర్శించిన బెటాలియన్ జి కంపెనీ సిబ్బంది

మామునూర్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): లక్ష్మిపురంలోని న్యూ లైఫ్ సొసైటీ ను సందర్శించిన బెటాలియన్ జి కంపెనీ సిబ్బంది. మామునూర్ నాలుగవ బెటాలియన్ కమాండెంట్ బి రామ్ ప్రకాష్ ఉత్తర్వుల మేరకు అన్యూవల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా జి కంపెనీ అధికారులు మరియు సిబ్బంది లక్ష్మిపురంలొని న్యూ లైఫ్ సొసైటీ కేంద్రంను సందర్శించి వారికీ నిత్యావసర వస్తువులు, పండ్లు అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి కంపెనీ ఇంచార్జి ఓసి హరీష్,ఆర్ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ అధికారులు, కూడా అధికారులు పాల్గొన్నారు. సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ అనంతరం సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ ఈ స్థలం యొక్క స్వభావాన్ని, గ్రూపుల ఆర్థిక పరిస్థితిని గ్రూప్ లీడర్లను మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): పక్కా ప్రణాళికతో జిల్లాలో నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నట్టల నివారణకు సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ, ప్రోగ్రాం ఆఫీసర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామపంచాయతీ, ఐకెపి, జిల్లాలోని అన్ని విద్యా సంస్థలలో ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు, అంగన్ వాడి, ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రిన్సిపల్స్, మండల వైద్య అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నులిపురుగు మందులను పంపిణీ చేయాలని అన్నారు. అందుకోసం ముందస్తుగా ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సమాచారం అందించి వారు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, అందరికీ అవగాహన కల్పించడానికి అంగన్వాడి ఆశ కార్యకర్త ముఖ్యమైన పాత్ర వహించాలని అన్నారు. నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, పిల్లల ఆరోగ్యం పై వాటి ప్రభావం, ప్రయోజనం ఎంత, నులిపురుగుల నిర్మూలన, సక్రమన యొక్క వ్యాప్తిని నియంత్రించుటకు, మాత్రలు వేసే విధానం, మోతాదు, ఏ వయసు వారికి వేయాలి, అనే పద్ధతులపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మాత్రలు వేసుకున్న వారి వివరాలు, ఇంకా మాత్రలు వేసుకొని, వారి వివరాలు ఆ నమోదు చేసుకొని స్పెషల్ డ్రైవ్ ద్వారా వారికి మాత్రలు అందించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అన్ని కవర్ చేయాలని సూచించారు. అందుకోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు, ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, శ్రీనివాసరావు, డాక్టర్ రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి, మెప్మా పిడి విజయ, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత ప్రాథమిక వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ వైద్యుల దినోత్సవం

అమరచింత ఫిబ్రవరి 04 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్న మహిళ వైద్యులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మహిళ వైద్యులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తుందని వైద్యులు పునర్జన్మనిస్తారని ఆపద సమయంలో అన్ని వేళలు అందుబాటులో ఉంటూ బాధితులకు చికిత్సలు అందించి వారికి పునర్జన్మ ఇస్తారని వారి సేవలను కొన్ని ఆడుతూ ఇది సేవలను వెలకట్టలేనివి అని అన్నారు జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్య సేవ అందిస్తున్న మహిళ డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మహిళా వైద్యులు డాక్టర్ భవాని డాక్టర్ రూప శ్రీ డాక్టర్ నికిత హెల్త్ సూపర్వైజర్ ఏ సురేందర్ గౌడ్ ఆదిలక్ష్మి నాగేశ్వర్ రెడ్డి షేక్ హైమద్ ఏఎన్ఎంలు శారద ఉమామహేశ్వరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్దేశపూర్వకంగా ఓసీల లెక్కలను 15 శాతంగా చూపించారు

జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ యాదవ్

నారాయణపేట, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను సమర్థించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల జనాభా లెక్కలను ఉద్దేశపూర్వకంగా తగ్గించి ఓసీల కల్పిత లెక్కలను 15 శాతం పైగా చూపించారని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. నేడు నారాయణ పేట్ జిల్లా కేంద్రం లో ని సిటిజెన్ క్లబ్ ఆవం-ణలో బిసి జాగృతి సేన నారాయణపేట్ నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూరెండవ ఓబీసీ మండల్ కమిషన్ చైర్మన్ బిందెశ్వరి ప్రసాద్ మండల్ 1980లో అప్పట్లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో దేశవ్యాప్తంగా 52 శాతానికి పైగా బీసీ జనాభా ఉందని గణాంకాలతో సహా చూపారని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తొలినాళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకే రోజులో నిర్వహించిన సకలజనుల సర్వేలో బీసీల జనాభా 54శాతం కు పైగా ఉందని ప్రకటించిన విషయం బహిరంగమేనని తర్వాతి కాలంలో మరో 17 కులాలను కెసిఆర్ ప్రభుత్వం బీసీ జాబితాలో చేర్చిందని మైనార్టీ ముస్లింల గణన కల్పకుండానే తెలంగాణ రాష్ట్రంలో బీసీలు దాదాపు 60 శాతం ఉ ంటారనిఅన్నారు, 2018 మరియు 2023 సంవత్సరాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామన్న రేవంత్ రెడ్డి 24 సీట్లు కూడా కేటాయించకుండా బీసీలను దగా చేశారని మరో మారు స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా రాజకీయంగా అణచి చ వేయడానికి కుట్ర పన్నారని మండిపడ్డారుఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ . అధికార పార్టీలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందినమంత్రులు,ప్రజాప్రతినిధులు మరియు బీసీ కమిషన్ చైర్మన్ చొరవ తీసుకొని సమగ్ర కుటుంబ సర్వే లోని బీసీల జనాభాను నిష్పక్షపాతంగా ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. బీసీల జీవితాలతో చెలగాటమాడితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బిసి జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, రాజు, సతీష్, గోపాల్, చంద్రకాంత్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు.
ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్ లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికితోడుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో, జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్పీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ ఎం ఓలు మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణకే బాల రక్షా భవన్

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయంకు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ మరియు చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డిసిడివో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీల లో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీలో ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు మరియు సారపాక లో 19044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు ఆరవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పీహెచ్సిలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం రోజు ఎంతమంది వస్తుంటారనే వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రం వైద్యులను, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి నెల దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి నిర్ధరణ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షల ద్వారా గుర్తించిన బిపి, షుగర్ పేషెంట్లకు ఉచితంగా మందులను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా అందే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించి టెస్టులు చేయించుకున్నట్లయితే సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. చాలా కేసులలో క్యాన్సర్ అనేది ఆఖరు దశలోనే తెలుస్తుందని, అప్పుడు ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొని ఉంటుందన్నారు. కాబట్టి క్యాన్సర్ గురించి ప్రజలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సరైన సమయంలో క్యాన్సర్ సంబంధిత వైద్య సేవలు గురించి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించినట్లయితే మంచి ట్రీట్మెంట్ తీసుకొని రికవరీ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ధూమపానం, మద్యపానం వలన తలెత్తే ఆరోగ్య సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులకు సంబంధించి

బీపీ, షుగర్ స్క్రీనింగ్ ప్రక్రియ అనేది చాలా తక్కువ శాతం కనిపిస్తుందని, నిర్దేశిత లక్ష్యం మార్చి 30 నాటికి 100 శాతం స్క్రీనింగ్ పూర్తి కావాలన్నారు. 30 ఏళ్ల వయసు పైబడిన వారికి బీపీ షుగర్ నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఇప్పటివరకు ఎంతమందికి బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారని, మిగతా వారికి కూడా పరీక్షలను పూర్తి చేయాలన్నారు. బిపి, షుగర్ భారీన పడిన వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్ లకు దీర్ఘకాలంగా మందులు వాడాల్సి వస్తుంటుంది కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న మందులను వారికి ఏఎన్ఎంలు, ఆశాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఇతర అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే వారిని నిర్మూలించాలనుకోవడం మూర్ఖత్వమే

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఘనంగా ప్రారంభమైన పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్

భద్రాచలం, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): దేశంలో తాడిత, పీడిత, ఆదివాసీ అట్టడుగు పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ప్రజాస్వామిక వాదులను, కవులు, కళాకారులు, విప్లవ కమ్యూనిస్టులను నక్సలైట్ల పేరిట భౌతికంగా నిర్మూలించాలనుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రాక్షస మూర□త్వపు చర్యలకు నిదర్శనాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోనీ బత్తుల నగర్ లో పి.డి.ఎస్.యు. (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఘనంగా ప్రారంభమైనాయి. ఈ జనరల్ కౌన్సిల్ ను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, దేశ సంపదను అంబానీ, ఆదాని, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాద కుంపట్లు రాజేసేందుకే విద్య రంగాన్ని కాషాయీకరిస్తున్నదని, కుల, మత, భాషాధిపత్యాలను పునరుద్దించేందుకు విద్యారంగంలో సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశ లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమైనదని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది చదువులు పూర్తిచేసుకున్న విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. దేశంలోని ప్రజల సామాజిక, ఆర్థిక, జీవన స్థితిగతుల్లో సమానత్వాన్ని తీసుకురాకుండా దేశంలో నక్సలిజాన్ని రూపుమాపడం మోడీ, అమిత్ షాల తరంకాదని తెలిపారు. ప్రభుత్వాలకు ప్రజల అభివృద్ధి పట్ల ఏమాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న అందరికీ ఉచిత విద్య, వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని దోపిడి, పీడన, కుల, మత,అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొదటి రోజు "మతోన్మాద ఫాసిజం- విద్యారంగంపై దాని ప్రభావం"అనే క్లాసు ను విద్యా పరిరక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధించారు.
భారత జాతీయోద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర అనే క్లాసును పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధించారు. జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి, హన్మేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాంపాటి పృథ్వి, ఎస్. అనిల్, నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు అఖిల్, ప్రవీణ్, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు నరేందర్, వెంకటేష్, సీతారాం, అజయ్, సంధ్య, కావ్య, రాకేష్, మహేందర్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కి మద్దతుగా మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

బీజేపీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతరెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలన అందిస్తుంది అని భాజపా రాష్ట్ర నాయకురాలు, నియోజకవర్గం ఇంచార్జి చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల టౌన్ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ లోని కేటాయింపులను కొనియాడుతూ నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014లో పన్ను రాయితీ పరిమితి 2,00,000/-వరకే ఉండేదని, మధ్యతరగతి మరియు ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా 12,00,000/- వరకు పన్ను రాయితీని ప్రకటించడం నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ఇచ్చిన గొప్ప బహుమతి అని, రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పరిమితి 3,00,000/-నుండి 5,00,000/- వరకు పెంచి 3శాతం వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని, ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన ద్వారా 1.7 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, తెలంగాణ రైతుల రసాయన ఎరువుల కోసం 33 వేల కోట్ల సబ్సిడీని ప్రకటించడం జరిగిందని, 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు వాడే ఔషధాలకు పన్ను రాయితీని కల్పించడం దేశ పురోగతికి తోడ్పడుతుందని, గ్రామీణ మహిళ వ్యవసాయదారులకు 10 వేల కోట్ల విలువైన పథకం ద్వారా, 5 లక్షల మంది మహిళ వ్యవసాయదారులకు 2 కోట్ల వరకు రుణ సదుపాయం ద్వారా మహిళా సాధికారత చేకూరనుందని మాట్లాడడం జరిగింది. టౌన్ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లను పెంచుతూ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సేవలు కల్పిస్తూ బడ్జెట్లో కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి ,టౌన్ ఉపాధ్యక్షులు ఉరిమల్ల రామ్మూర్తి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు కాల్వ సైదులు, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు మధు, తాళ్లూరి రమేష్ నాయుడు, నంద్యాల వెంకటరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జులు,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన కంటి పరీక్షా శిబిరం

అమరచింత ఫిబ్రవరి 04 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షా శిబిరం లో మండల పరిసర గ్రామాల నుంచి వచ్చిన కంటి చూపు బాధితులు బాధితులకు కంటి పరీక్షలో నిర్వహించి కంటి సుకులాలు పొరలు గుర్తించి వారికి ఆపరేషన్ కొరకు మహబూబ్ నగర్ కందూరు రామిరెడ్డి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి తీసుకు వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ అందత్వ నివారణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈరోజు కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి వారు అమరచింత పట్టణంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించినందుకు అలాగే కంటి చూపు బాధితులకు ఆపరేషన్లకు నిమిత్తం ఆసుపత్రి సొంత వాహనంలో తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించి తిరిగి గమ్య స్థలానికి తీసుకురావడం పట్ల కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి వైద్య బృందానికి అభినందనలు తెలియజేస్తూ మీ ఆధ్వర్యంలో మా ప్రాంతంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాల నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు రూప శ్రీ నికిత కంటి వైద్యనిపురాలు జ్యోతి హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్ ఆదిలక్ష్మి నాగేశ్వర్ రెడ్డి షేక్ అహ్మద్ ఏఎన్ఎం శారద, ఉ మామహేశ్వరి, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

విజ్ఞాన శాస్త్ర ఫలాలను ప్రజలకు అందజేయడంలో మీడియా పాత్ర ఎనలేనిది

జనవిజ్ఞాన జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు

సూర్యాపేట, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): విజ్ఞాన శాస్త్ర ఫలాలను సామాన్య ప్రజలకు అందించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విశేష కృషి చేస్తుందని జనవిజ్ఞాన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ప్రత్యేకంగా తయారు చేసిన సైన్స్ క్యాలెండర్ ను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలిసి సూర్యపేట జిల్లా కేంద్రంలో రమేష్ బాబు ఆవిష్కరించారు. ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్తల ఫోటోలు మరియు వారి ఆవిష్కరణలతో కూడిన జై వివి సైన్స్ క్యాలెండర్ ను జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సైన్సు, పర్యావరణ పరిరక్షణ, సమత, సామాజిక న్యాయం, విద్యా, సాంస్కృతిక రంగాలలో పలు విభిన్నమైన కార్యక్రమాలను జనవిజ్ఞాన నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూన్న ప్రతి సందర్భంలో, సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడంలో మీడియా మిత్రుల భాగస్వామ్యం వెలకట్టలేనిదని రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు అయితగాని రాంబాబు, బచ్చు పురుషోత్తం, పి, మల్లిఖార్జున్, వేణు, ఉయ్యాల నర్సయ్య, దుర్గం బాలు, తండు వెంకన్న, దోసపాటి అజయ్ లతో పాటు జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మరం నారాయణరెడ్డి, మహిళా కార్యదర్శి భట్టు సునీత, పల్లె ఝాన్సీ, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'సూర్యఘర్'తో 8.64 లక్షల మందికి లబ్ధి..

45% మందికి జీరో బిల్లు

ఇంటి పైకప్పుపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకునేందుకు తీసుకొచ్చిన 'ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన' పథకం విజయవంతంగా అమలవుతోందని కేంద్రం తెలిపింది. ఈ పథకం కింద ఇప్పటి వరకు 8.64 లక్షల కుటుంబాలు లబ్ధి పొందాయని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి నాటికి దాదాపు 5.54 లక్షల గృహ వినియోగదారులకు సూర్యఘర్ పథకం కింద రూ.4,308 కోట్ల నిధుల్ని కేంద్ర సాయం కింద విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి శ్రీపాద యశోనాయక్ తెలిపారు. రాజ్యసభలో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 2027 మార్చి నాటికి కోటి కుటుంబాలకు సౌర విద్యుత్తు సరఫరా చేయాలనే లక్ష్యంతో కేంద్రం ఈ సూర్య ఘర్ పథకం ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి సగటున దాదాపు రూ.77,800 కేంద్ర సాయం అందిస్తోందని నాయక్ తెలిపారు. ఈ ఏడాది మార్చి నాటికి 10 లక్షలు, అక్టోబర్ నాటికి 20 లక్షల ఇన్‌స్టలేషన్లు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ పథకం అమలుతో దాదాపు 45 శాతం మంది కుటుంబాలకు సున్నా విద్యుత్ బిల్లులు వచ్చినట్లు యశో నాయక్ తెలిపారు. జీరో బిల్లు అనేది సోలార్ కెపాసిటీ, విద్యుత్ ఉత్పత్తి, వినియోగంపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. అలాగే, ఆయా రాష్ట్రాల నియంత్రణ సంస్థల నిబంధనల బట్టి మార్పులుండొచ్చని పేర్కొన్నారు.

యూనివర్సల్ బ్యాంకింగ్ లైసెన్స్‌కై ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బీ దరఖాస్తు

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు..యూనివర్సల్ లైసెన్స్ కోసం ఆర్‌బీఐకు దరఖాస్తు చేసుకున్నట్లు మంగళవారం తెలిపింది. బెంగళూరుకు చెందిన ఈ బ్యాంకు తన వ్యాపారాన్ని విస్తరించడం, రుణ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. జనవరిలో సమర్పించిన ఈ దరఖాస్తును బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదించింది. యూనివర్సల్ బ్యాంకింగ్ లైసెన్స్‌కు అర్హత సాధించడానికి గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయి ఉండాలి. అలాగే, కనీసం రూ.1000 కోట్ల నికర విలువను నిర్వహించడం, కనీస మూలధన అవసరాలను నెరవేర్చడం వంటి అనేక అర్హత ప్రమాణాలను బ్యాంకు తప్పనిసరిగా కలిగి ఉండాలి. అదనంగా గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో నికర లాభాన్ని పోస్ట్ చేసి ఉండాలి. ఇంకా, బ్యాంకుకు సంబంధించిన స్థూల, నికర నిరర్థక ఆస్తుల నిష్పత్తులు నిర్దేశిత పరిమితుల్లోనే ఉండేలా చూసుకోవాలి. ఆర్‌బీఐ తదుపరి చర్యగా ఐదుగురు సభ్యుల స్టాండింగ్ ఎక్స్‌టర్నల్ అడ్వైజరీ కమిటీకి దరఖాస్తును పంపడానికి ముందు బ్యాంకు అర్హతను ధ్రువీకరించడానికి ప్రాథమిక స్క్రీనింగ్‌ను నిర్వహిస్తుంది. స్క్రీనింగ్ ఆమోదం తర్వాత ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు..పూర్తి రుణ సేవలను అందించే ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల ర్యాంకుల్లో చేరుతుంది.

ఛార్జింగ్ స్టేషన్లు పెట్టేద్దాం

- అప్పుడే విద్యుత్తు వాహనాలు ధైర్యంగా కొంటారు
- మారుతీ, హ్యుండాయ్ మోడళ్లతో ఈవీ రంగంలో ఉత్సాహం

విద్యుత్తు వాహన (ఈవీ) అమ్మకాల్లో ద్విచక్ర వాహనాల జోరు ఎక్కువగా ఉన్నంతగా, కార్లు ఉండటం లేదు. ద్విచక్ర వాహనాలపై ఎక్కువ దూరం వెళ్లరు కాబట్టి, ఇంటి దగ్గరో – తమ నివాసానికి సమీపంలో ఉండే స్టేషన్‌కు వెళ్లి, ఛార్జింగ్ పెట్టుకుంటున్నారు. కారు అయితే దూరాభారం వెళ్లడానికీ పనికి వస్తుందాయే. తాము వెళ్లిన ప్రాంతంలో ఛార్జింగ్ స్టేషన్ లేకపోతే, ఇబ్బంది ఎదురవుతుంది కదా.. అనే సందేహంతో సంప్రదాయ పెట్రోల్/డీజిల్ ఇంజిన్ కార్లే కొంటున్నారు. పెట్రోల్ బంకులు మారుమూల ప్రాంతాల్లోనూ అందుబాటులో ఉండటం ఇందుకు నేపథ్యం. పైగా టాటా మోటార్స్, ఎంజీ వంటి కొన్ని కంపెనీలే విద్యుత్ మోడళ్లలో దూకుడుగా వెళ్తున్నాయి. దేశీయంగా కార్లు అధికంగా విక్రయించే మారుతీ సుజుకీ, హ్యుండాయ్ కూడా ఈ విభాగంలోకి అడుగుపెట్టి, అందుబాటు ధరలో మోడళ్లు ఆవిష్కరిస్తున్నందున పోటీ తీవ్రం కానుంది. సంప్రదాయ ఇంధనాలతో నడిచే కార్ల నుంచి కాలుష్య ఉద్గారాలు వెలువడుతున్నందున, పర్యావరణ హిత విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈవీల కొనుగోలుకు రాయితీ ఇస్తున్నా, ఛార్జింగ్ వ్యవస్థపై ప్రజలకున్న సందేహాల వల్లే, వీటి అమ్మకాలు ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. దీంతో ఛార్జింగ్ స్టేషన్ సదుపాయాలను విస్తరించడంపై అగ్రగామి వాహన కంపెనీలూ దృష్టిపెట్టాయి. ఇప్పటికే హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ వంటి ఇంధన సంస్థలు తమ పెట్రోల్ బంకుల వద్దే, ఈవీ ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటుకు వివిధ సంస్థలతో జట్టుకడుతున్నాయి.

భారీ లాభాల్లో సూచీలు..

23,700 పైకి నిఫ్టీ.. కారణాలు ఇవే

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు రాణించాయి. కెనడా, మెక్సికో దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. వాణిజ్య యుద్ధ భయాలు రేపిన ట్రంప్ నుంచి సానుకూల నిర్ణయం వెలువడడంతో ఆసియాతో పాటు మన మార్కెట్ సూచీల భారీ లాభాలకు కారణమైంది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 1400 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 23,750 మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఉదయం 77,687.60 పాయింట్ల (క్రితం ముగింపు 77,186.74) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో దాదాపు 1450 పాయింట్లు లాభపడి 78,658.59 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1397.07 పాయింట్ల లాభంతో 78,583.81 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 378.20 పాయింట్ల లాభంతో 23,739.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.07గా కొనసాగుతోంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5.5 లక్షల కోట్లు పెరిగి రూ.425 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, రిలయన్స్ ప్రధానంగా లాభపడగా.. ఐటీసీ హోటల్స్, జొమాటో, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతీ నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 75.13 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2847 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవీ..

- మెక్సికో, కెనడాపై సుంకాల విషయంలో ట్రంప్ తన నిర్ణయాన్ని వాయిదా వేయడం సూచీల లాభాలకు కారణమైంది. దీంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి.
- రేట్ల కోతపై ఆర్‌బీఐ నుంచి సానుకూల సంకేతం వస్తుందన్న అంచనాలతో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కూడా సూచీల ర్యాలీకి కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.
- జనవరిలో కార్ల విక్రయాలు స్థిరమైన వృద్ధిని నమోదు చేయడంతో మున్ముందు ఆటోమొబైల్ రంగానికి డిమాండ్ ఉంటుందన్న అంచనాలతో ఆయా కంపెనీల షేర్లు రాణించాయి.
- ఇటీవల మార్కెట్ పతనాన్ని మదుపర్లు అవకాశంగా తీసుకుని కొనుగోళ్లకు దిగడం కూడా మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జీవనకాల గరిష్ఠాల నుంచి నిఫ్టీ 50 ఇప్పటి వరకు దాదాపు 11 శాతం పతనమైంది. దీనికితోడు కొన్ని లార్జ్ క్యాప్ షేర్ల ధరలు ఆకర్షణీయంగా ఉండడం మదుపర్లు కొనుగోళ్లకు దిగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు.

జపాన్‌లో జిమ్నీ మేనియా

భారీ డిమాండ్‌తో బుకింగ్స్ నిలిపివేత

ప్రముఖ వాహన తయారీ సంస్థ సుజుకీ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా జపాన్‌లో తీసుకొచ్చిన జిమ్నీ 5డోర్ వేరియంట్ బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. జపాన్‌లో సుజుకీ జిమ్నీ బుకింగ్‌లను జనవరి 30 నుంచి ప్రారంభించింది. ఏప్రిల్ 3 నుంచి డెలివరీలు అందిస్తామని కంపెనీ పేర్కొంది. ఈ ఎస్‌యూవీ అక్కడి ప్రజల నుంచి మంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంది. బుకింగ్‌లు ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే 50 వేల బుకింగ్‌లు సొంతం చేసుకుంది. డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం, వెయిటింగ్ పీరియడ్ పెరగడంతో బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ బుకింగ్‌లు ఎప్పుడు తిరిగి ప్రారంభించేదీ వెల్లడించలేదు. జపాన్‌లో సుజుకీ జిమ్నీ స్పీడ్ మాన్యువల్ వేరియంట్ ప్రారంభ ధర రూ.14.88 లక్షలు, ఏటీ వెర్షన్ ధర రూ.15.43 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. భారత్‌లో వీటి ధరలు రూ.12.74 లక్షలు, రూ.14.79 లక్షలుగా ఉన్నాయి. మహీంద్రా థార్ రాక్స్, ఫోర్స్ గుర్కా వంటి 5 డోర్ ఎస్‌యూవీలకు జిమ్నీ పోటీ ఇస్తోంది. ఇక ఈ ఎస్‌యూవీ ఫీచర్ల విషయానికొస్తే.. 1.5 లీటర్, 4- సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌తో వచ్చింది. 105 హెచ్‌పీ శక్తిని, 134 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. 5-స్పీడ్ మాన్యువల్, 4-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను పొందుపర్చారు. మాన్యువల్ వేరియంట్ లీటర్‌కు 16.94 కి.మీ., అదే ఆటోమేటిక్ వేరియంట్ లీటర్‌కు 16.39 కి.మీ. మైలేజ్ ఇస్తుందని కంపెనీ తెలిపింది. 5 డోర్లతో వస్తున్న ఈ కారుకు 210ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఉంది.

నిరాశపరిచిన డాక్టర్ అగర్వాల్ హెల్త్ కేర్..

డిస్కౌంట్‌తో లిస్టయిన షేర్లు

డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ మాతృ సంస్థ డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ షేర్లు నేడు స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చి మదుపర్లను నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.402 తో పోలిస్తే బీఎస్ఈలో 1.27 శాతం డిస్కౌంట్‌తో రూ.396 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జనవరి 29న ప్రారం భమై 31న ముగిసింది. ధరల శ్రేణి రూ.382-402గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.3,027.26 కోట్లు సమీకరించాలనుకుంది. ఐపీఓలో భాగంగా రూ.300 కోట్లు విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.2,727.26 కోట్ల విలువైన షేర్లు జారీ చేసింది. రిటైల్ మదుపర్లు ఒక్క లాట్ (35 షేర్లకు) కోసం రూ.14,070 వెచ్చించారు. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తంగా 1.55 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. అయినప్పటికీ లిస్టింగ్‌లో మాత్రం రాణించలేకపోయింది. డిస్కౌంట్‌తో లిస్ట్ అయిన తర్వాత ఈ షేర్లు మరింత కుంగాయి. 12 గంటల సమయంలో రూ.371.95 వద్ద ట్రేడవుతున్నాయి.

పాత పన్ను విధానం రద్దు ఆలోచన లేదు

- నిర్మలా సీతారామన్

కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం మరోసారి ఊపందుకుంది. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే-బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. "పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?" అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

జీఎస్టీ రేట్లపై త్వరలో నిర్ణయం

జీఎస్టీ శ్లాబుల కుదింపు, రేట్ల తగ్గింపు ఓ కొలిక్కి వచ్చిందని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిపై త్వరలో జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ప్ర స్తు ఓతం 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు శ్లాబులు అమలౌ తున్నాయ న్నారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, రేట్ల సరళీకరణకు సంబంధించిన కసరత్తు ఇప్పటికే పూర్తయ్యిందని, జీఎస్టీ కౌన్సిల్‌లో త్వరలో దీనిపై నిర్ణయం వెలువడు తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తాను వ్యక్తిగతంగా రేట్లతో పాటు శ్లాబుల సంఖ్య కూడా తగ్గించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నిక లను దృష్టిలో పెట్టుకునే ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఊరట కల్పిం చారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఈ సందర్భంగా కొట్టి పారేశారు. మూలధన వ్యయం తగ్గలేదని, రూ.11.21 లక్షల కోట్లకు పెరిగిందని చెప్పారు. జీడీపీలో దీని వాటా 4.3 శాతమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

అమెరికా-చైనా ట్రేడ్ వార్..

భారత్‌కు లాభమే!

అమెరికా, చైనాలు దిగుమతులపై పరస్పరం సుంకాల విధింపుతో వాణిజ్య యుద్ధానికి కాలు దువ్వుతున్నాయి. ఈ చర్యల వల్ల ఆయా దేశాల్లో కొన్ని వస్తువుల ధరలు గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో అమెరికాకు ఎగుమతులు పెంచడం ద్వారా భారత ఎగుమతిదారులు ప్రయోజనం పొందవచ్చని సంబంధిత వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ట్రంప్ తొలి హయాంలో చైనాపై సుంకాలు విధించినప్పుడు ప్రధానంగా లాభపడిన నాలుగు దేశాల్లో భారత్ ఒకటని గుర్తు చేస్తున్నాయి. "ధరల పెరుగుదల వల్ల అమెరికా కొనుగోలుదారులు ప్రత్యామ్నాయం వైపు చూస్తారు. ఈ పరిణామాలు భారత్ ఎగుమతులకు మరిన్ని అవకాశాలు సృష్టించవచ్చు. విద్యుత్ యంత్రాలు, ఆటో పరికరాలు, మొబైల్, ఫార్మా, రసాయనాలు, దుస్తులు, వస్త్ర రంగాలు లాభపడవచ్చు" అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ వెల్లడించారు. అయితే, భారత ఉత్పత్తి సామర్థ్యం, పోటీతత్వంపై ఈ ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయన్నారు. రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగానే పలు దేశాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచే ఆదేశాలపై సంతకం చేశారు. చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కస్టమ్స్ సుంకాలు విధించారు. దీంతో అమెరికా మార్కెట్లో వాటి ధరలు పెరగడం, పోటీ తగ్గడం వల్ల చైనా ఎగుమతులపై ప్రభావం పడే అవకాశం ఉందని ఎగుమతిదారులు చెబుతున్నారు. అమెరికా వినియోగదారులపైనా ధరల పెరుగుదల ప్రభావం పడవచ్చనే ఆందోళనలు మొదలయ్యాయి. ఈ పరిణామాలు భారత్ నుంచి ఎగుమతి అవకాశాలను మరింత పెంచేందుకు దోహదం చేయవచ్చని భారత వాణిజ్య నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఐదు రోజులూ ఆఫీసు నుంచి పని చేయాల్సిందే..

ఉద్యోగులకు డెల్ సమాచారం

టెక్ కంపెనీలన్నీ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలుకుతున్నాయి. ఇప్పటికే చాలా సంస్థలు తమ ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని అల్టిమేటం జారీ చేశాయి. తాజాగా ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ కూడా హైబ్రిడ్, రిమోట్ వర్క్ పాలసీకి స్వస్తి చెబుతున్నట్లు పేర్కొంది. ఈవిషయాన్ని కంపెనీ సీఈఓ మైఖేల్ డెల్ ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు సమాచారం అందజేసినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. డెల్ కార్యాలయాల దగ్గర నివసించే ఉద్యోగులు ఇకపై హైబ్రిడ్, రిమోట్ వర్క్ విధానంలో పని చేయడానికి వీలుండదని మైఖేల్ డెల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో తెలిపారు. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీస్ నుంచి పని చేయాలని తెలియజేశారు. మార్చి 3 నుంచే ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలుస్తోంది. సుదూర ప్రాంతాల్లో నివసించే ఉద్యోగులు రిమోట్‌గా పని చేసేందుకు సీనియర్ లీడర్ల నుంచి తగిన కారణాలు చూపించి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. లేదంటే వారెవరికీ పదోన్నతులు ఉండవని తెలుస్తోంది. భవిష్యత్తులో నియమించుకొనే వారికి ఇకపై రిమోట్ విధానం ఉండదని అందులో పేర్కొంది. కరోనాకు ముందునుంచే డెల్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం అమల్లో ఉండేది. కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ మైఖేల్ డెల్ సైతం దీన్ని ప్రోత్సహించేవారు. పైగా ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్న కంపెనీలను ఆయన తప్పుబట్టారు. కానీ, తాజాగా డెల్ విధానాల్లో సమూల మార్పులు వచ్చాయి. అందరూ కలిసి పనిచేయడం, తమ ఆలోచనలను పంచుకోవడం సంస్థ వృద్ధికి దోహదం చేస్తుందని కంపెనీ భావిస్తోంది. ఈనేపథ్యంలోనే ప్రతిఒక్కరూ ఆఫీసుకు రావాలని కోరుతోంది. గతేడాది సెప్టెంబర్‌లోనే కంపెనీ తన గ్లోబల్ సేల్స్ బృందానికి తప్పనిసరిగా ఐదు రోజులు ఆఫీసుకు వచ్చి పనిచేయాల్సిందిగా తెలిపింది. ల్యాబ్ ఇంజినీర్లు, ఆన్-సైట్ సిబ్బంది, లీడర్లు ఇలా ప్రతిఒక్కరూ కార్యాలయానికి రావాలని కోరింది. తాజాగా ఈ నిబంధనల్ని ప్రతి విభాగంలోనూ అమలుచేస్తోంది.

విరాట్ వికెట్.. బస్సు డ్రైవర్ సలహా విని షాకయ్యా..!

హిమాన్షు సంఘ్వాన్

పేలవ ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న విరాట్ కోహ్లీ మునపటి జోరు అందుకోవడానికి దాదాపు 12 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడాడు. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ జట్టు ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయం సాధించింది. కానీ, ఒకేఒక్క ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ మాత్రం ఆరు పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. రైల్వేస్ బౌలర్ హిమాన్షు సంఘ్వాన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కోహ్లీ వికెట్ తీయడంతో హిమాన్షు సంఘ్వాన్ వార్తల్లో నిలిచాడు. అయితే, విరాట్ వికెట్ ఎలా తీయాలో తమ జట్టు బస్సు డ్రైవర్ తనకు సూచనలు చేశాడని హిమాన్షు పేర్కొన్నాడు. 5వ స్టంప్‌లైన్‌లో బౌలింగ్ చేయాలని సూచిం చినట్లు తెలిపాడు. బస్సు డ్రైవర్ సూచనలకు తాను షాకయ్యానని.. కోహ్లీ బలహీనతలపైనే కాకుండా తన బలాలపై దృష్టిపెట్టి బౌలింగ్ చేసినట్లు హిమాన్షు వివరించాడు. కోహ్లీ కొంతకాలంగా ఆఫ్‌సైడ్ ఆవల పడిన బంతులను ఆడటంలో ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలిసిందే.

'మ్యాచ్‌కు ముందు దిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్ ఆడుతున్నారని చెప్పారు. కానీ, పంత్ ఆడలేదు. మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం అవుతుందని ఆ సమయంలో మాకు తెలియదు. తర్వాత ఆ విషయం తెలిసింది. రైల్వేస్ పేస్ విభాగాన్ని నేను ముందుండి నడిపిస్తున్నా. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలని కోచ్‌లు సూచించారు. నేనే కోహ్లీ వికెట్ తీస్తానని జట్టులోని ప్రతిఒక్కరూ చెప్పారు. బస్సు డ్రైవర్ కూడా కోహ్లీకి నాలుగు లేదా ఐదో స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేయాలని సూచించాడు. కానీ, నాపై నాకు నమ్మకం ఉంది. అవతలి వాళ్ల బలహీనత లపై కాకుండా నా బలంపై దృష్టి పెట్టాలను కున్నా. అలాగే బౌలింగ్ చేసి కోహ్లీని ఔట్ చేశా' అని సంఘ్వాన్ వివరించాడు.

ప్రత్యేకంగా ప్లాన్ చేయలేదు

'విరాట్ కోహ్లీని ఔట్ చేయడానికి ప్రత్యేకంగా ప్లాన్ చేయలేదు. మా ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్నప్పుడు కోహ్లీతో కలిసి చేతులు కలిపి మాట్లాడాను. బాగా బౌలింగ్ చేశావని కోహ్లీ అభినందించాడు. లంచ్ బ్రేక్‌లో ఫొటో దిగుతానని చెప్పాను. కోహ్లీని ఔట్ చేసిన బంతి తీసుకొని దిల్లీ డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లి అతడితో కలిసి ఫొటో దిగాను' అని హిమాన్షు తెలిపాడు.

కష్టానికి ప్రతిఫలం దక్కింది

గొంగిడి త్రిష ఆసక్తికర వ్యాఖ్యలు

ఐసీసీ మహిళల అండర్-19 వరల్డ్ కప్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభతో అదగొట్టిన తెలంగాణ తేజం గొంగిడి త్రిష ఇవాళ తెల్లవారుజామున శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రాయానికి చేరుకున్నారు. ఈ మేరకు ఆమె కుటుంబ సభ్యులు, బంధవులు ఆమెకు ఘటన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జీవితంలో తాను ఒక్కో మెట్టు ఎక్కి ఈ స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందన్నారు. తాము పడిన కష్టానికి నేడు సరైన ప్రతిఫలం లభించినట్లుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా శ్రమించి ఉమెన్స్ సీనియర్ టీమ్‌లో చోటు సాధిండమే లక్ష్యంగా పెట్టుకుంటానని అన్నారు. ఐసీసీ మహిళల అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్‌తో జరిగిన మ్యాచ్‌లో తాను ఎలాంటి ఒత్తిడికి గురి కాలేదని సహజ శైలిలోనే ఆడానని చెప్పుకొచ్చారు. ప్రత్యర్థి ఎవరైనా ప్రతి మ్యాచ్‌లో మా పాత్ర ఏంటనే విషయాన్ని మనసులో పెట్టుకుని మాత్రమే తాను ప్రతి సారి బరిలోని దిగానని పేర్కొన్నారు. తన ప్రతి విజయం వెనుక కుంటుబ సభ్యులు, బంధువుల ప్రోత్సాహం ఎంతగానో ఉందని అన్నారు. ముఖ్యంగా తన తండ్రి కృషి ఎన్నటికీ మరువలేనని భావోద్వేగానికి లోనయ్యారు. ఇక తన సహచర క్రీడాకారిణీ ధృతి కూడా చాలా మంచి ప్లేయర్ అని.. కానీ, తనకు ఆడే అవకాశం లేదని గొంగిడి త్రిష అన్నారు.

మరో వీరేంద్ర సెహ్వాగ్ దొరికాడు..

అభిషేక్ శర్మపై హర్భజన్ ప్రశంసలు

టీమ్‌ఇండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. అభిషేక్‌ను త్వరలో టెస్టుల్లో చూస్తామని, అతడి రూపంలో టీమ్‌ఇండియాకు మరో వీరేంద్ర సెహ్వాగ్ దొరికాడని భజ్జీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టీ20లో అభిషేక్ (135బీ 54 బంతుల్లో 7 ఫోర్లు, 13 సిక్స్‌లు) సంచలన ఇన్నింగ్స్‌తో వీరవిహారం చేశాడు. ఎడాపెడా సిక్స్‌లు బాదుతూ 17 బంతుల్లో హాఫ్ సెంచరీ, 35 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. ఈ క్రమంలోనే టీ20ల్లో భారత తరఫున అత్యధిక సిక్స్‌లు, అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ నేపథ్యంలో పంజాబ్ బ్యాటర్‌పై ప్రశంసలు వర్షం కురుస్తోంది. 'అభిషేక్ శర్మను త్వరలో మనం టెస్టు జట్టులోనూ చూస్తాం. అతను టెస్టుల్లో కూడా దూకుడుగా ఆడగలడు. రంజీ ట్రోఫీలో పంజాబ్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అభిషేక్ తనదైన రోజున చెలరేగి ఆడి మ్యాచ్ గమనాన్నే మార్చేస్తాడు. గతంలో వీరేంద్ర సెహ్వాగ్, వివ్ రిచర్డ్స్.. ప్రస్తుతం ట్రావిస్ హెడ్ ఇలాగే దూకుడుగా ఆడుతున్నారు. ఇలాంటి ప్లేయర్లే ఆటను ముందుకు తీసుకెళతారు. త్వరలో అభిషేక్‌కు టెస్టు క్రికెట్‌లో అవకాశం దక్కనుంది. టెస్టుల్లో విధ్వంసక ఆటతీరుతో మ్యాచ్‌ని ప్రత్యర్థి చేతుల్లోంచి లాగేసుకునే సెహ్వాగ్ లాంటి మరో క్రికెటర్ ఎల్లప్పుడూ అవసరం. అలాంటి సత్తా అభిషేక్ శర్మకు ఉంది' అని హర్భజన్ వివరించాడు. అభిషేక్ మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటంతోపాటు అప్పుడప్పుడు తనలోని స్పిన్ నైపుణ్యాన్ని బయటపెడుతున్నాడు. ఇంగ్లాండ్‌తో ఐదో టీ20లో అభిషేక్ మెరుపు శతకంతోపాటు ఒక ఓవర్ బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టాడు. హర్భజన్ సింగ్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ అతడికి కొన్ని సూచనలు చేశాడు. అభిషేక్‌లో మంచి లెగ్ స్పిన్నర్ దాగి ఉన్నాడని, బ్యాటింగ్ మీదే కాకుండా బౌలింగ్ స్కిల్స్ మెరుగుపర్చుకోవాలన్నాడు. 'అభిషేక్‌ను కలిసిన ప్రతిసారి బౌలింగ్ గురించే మాట్లాడతా. ఎందుకంటే అతనిలో స్పిన్నర్ దాగి ఉన్నాడు. అతడికి బ్యాటింగ్ అంటే ఇష్టం. కాబట్టి ఎలాగూ బ్యాటింగ్ సాధన చేస్తాడు. ఆ విషయంలో మరింత ఎదుగుతాడు. కానీ, బౌలర్‌గా మాత్రం ఇది సరిపోదు. అతడు చాలా ప్రాక్టీస్ చేయాలి. లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా ఎదిగే క్వాలిటీస్ అతడిలో ఉన్నాయి. అతడిలో కష్టపడేతత్వం ఎక్కువ' అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.

9000 పరుగులు పూర్తి చేసిన ఆండ్రీ రస్సెల్

ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు. నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు. టీ20 క్రికెట్‌లో 9000 పరుగుల మైలురాయిని దాటడానికి మాక్స్‌వెల్ 5915 బంతులు తీసుకున్నాడు. మాక్స్వెల్ ఇప్పటివరకు ఆడిన 459 మ్యాచ్‌ల్లో 10 వేలకు పైగా పరుగులు సాధించాడు.

సచిన్, కోహ్లీ కాదు.. కలిస్ గ్రేటెస్ట్ క్రికెటర్ : రికీ పాంటింగ్

ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ ఎవరు? అని అడిగితే చాలామంది సచిన్ తెందూల్కర్, ముత్తయ్య మురళీధరన్, వివి రిచర్డ్స్, గ్యారీ సోబర్స్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ ఆటగాళ్ల పేర్లు చెబుతారు. లేకపోతే తమ దేశానికి ప్రాతినిధ్యం వహించిన గొప్ప ఆటగాళ్లను అత్యుత్తమ క్రికెటర్‌గా భావిస్తారు. కానీ, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పైన పేర్కొన్న వారెవరి పేర్లను బెస్ట్ ప్లేయర్‌గా పరిగణించలేదు. అలా అని ఆసీస్ మాజీ క్రికెటర్ అలెన్ బోర్డర్, డాన్ బ్రాడ్‌మన్ పేర్లు చెప్పలేదు. ఇంతకీ పాంటింగ్ ఎవరి పేరు చెప్పాడో తెలుసా దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్. 'జాక్వెస్ కలిస్ అత్యుత్తమ క్రికెటర్. మిగతా వారందరి సంగతి నాకు తెలియదు. నా వరకు అతనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ క్రికెటర్. టెస్టుల్లో 13,000 పరుగులు, 45 సెంచరీలు, 300 వికెట్లు. మిగతా వారు తమ కెరీర్‌లో బ్యాటింగ్‌లో లేదా బౌలింగ్ అత్యుత్తమ గణాంకాలను కలిగి ఉండవచ్చు. కలిస్ మాత్రం ఈ రెండింటిని కలిగి ఉన్నాడు. స్లిప్స్‌లో అతను అసాధారణ ఫీల్డర్. అతనికి తగినంత గుర్తింపు దక్కలేదు. ఎందుకంటే కలిస్ ఎక్కువగా మాట్లాడడు. అది అతని వ్యక్తిత్వం. అతడిని మీడియా ఎప్పుడూ హైలైట్ చేయలేదు' అని పాంటింగ్ వివరించాడు. కలిస్ తన 19 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో టెస్టులు, వన్డేల్లో ఎన్నో రికార్డులు సాధించాడు. 166 టెస్టులు ఆడిన ఈ దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ 13,289 పరుగులు చేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో కలిస్‌ది మూడో స్థానం. సచిన్ (15,921 పరుగులు), పాంటింగ్ (13,378 పరుగులు) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. వన్డేల్లోనూ కలిస్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. 328 మ్యాచ్‌ల్లో ఆడి 11,579 రన్స్ సాధించాడు. 519 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 338 క్యాచ్‌లు అందుకున్నాడు.



ఛాంపియన్స్ ట్రోఫీ..

నిమిషాల్లోనే అమ్ముడైన టీమ్‌ఇండియా మ్యాచ్‌ల టికెట్లు

ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి సమయం దగ్గర పడుతోంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని దేశాలు తమ జట్లను ప్రకటించాయి. ఫిబ్రవరి 11 వరకు టీమ్‌లలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ఛాన్స్ ఇచ్చారు. మరోవైపు, ఈ టోర్నీలో భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లోనే జరగనున్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. భారత్ ముందంజ వేస్తే తొలి సెమీఫైనల్ కూడా దుబాయ్‌లోనే జరుగుతుంది. ఈక్రమంలో భారత్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను సోమవారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. సాధారణ స్టాండ్ టికెట్ల ప్రారంభ ధర యూఏఈ దిర్హమ్‌లు 125 (సుమారు రూ.2,965)గా నిర్ణయించారు. టీమ్‌ఇండియా ఆడే మ్యాచ్‌ల టికెట్లన్నీ హాట్‌కేకుల్లా నిమిషాల్లోనే అమ్ముడుపోయాయి. టికెట్స్ దక్కించుకున్నవారు ఆనందం వ్యక్తంచేయగా.. దక్కనివారు నిరాశ చెందారు.

భారత్, పాక్ మ్యాచ్.. టికెట్లు గంటలోనే

భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రెట్టింపు ధర చెల్లించైనా టికెట్లు దక్కించుకోవడానికి అభిమానులు ఏమాత్రం వెనకాడరు. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి మెగా టోర్నీలో మ్యాచ్ అంటే టికెట్ల డిమాండ్ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దుబాయ్ స్పోర్ట్స్ సిటీ క్రికెట్ స్టేడియం సామర్థ్యం 25,000 కాగా.. భారత్, పాక్ మ్యాచ్ టికెట్ల కోసం ఆన్‌లైన్‌లో సుమారు 1,50,000 మంది పోటీపడినట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. భద్రతా కారణాలరీత్యా పాక్ వెళ్లడానికి టీమ్‌ఇండియా నిరాకరించింది. దీంతో టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నారు. భారత్ ఆడే లీగ్ మ్యాచ్‌ల తోపాటు సెమీ ఫైనల్, ఫైనల్ (క్వాలిఫై అయితే) దుబాయ్‌లోనే నిర్వహిస్తారు. మార్చి 9న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.



ఓటీటీలోకి 'గేమ్ ఛేంజర్'..

రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులోకి రానుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఇది స్ట్రీమింగ్ కానుంది. రామ్‌చరణ్ సరసన కియారా అద్వాణీ నటించిన ఈ చిత్రంలో పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భారీ వ్యూస్‌ను సొంతం చేసు కున్నాయి.

పెళ్లి పీటలెక్కనున్న పార్వతి నాయర్

మలయాళ ప్రముఖ హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్– అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించిందీ అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్ పాత్రలో మెప్పించింది. గతేడాది విజయ్ నటించిన ది గోట్ చిత్రంలోనూ ఓ కీలక పాత్రలో మెరిసిందీ అందాల తార.



రెండు సినిమాల నటనతోనే యమ క్రేజీ

ప్రస్తుతం ఈ క్రేజీ హీరోయిన్ పేరు టాలీవుడ్‌లో బాగా వినిపిస్తోంది. అలాగనీ ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాల్లో నటించలేదు. ఇప్పటివరకు కేవలం రెండంటే రెండు సినిమాల్లో హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అందులో ఒకటి యావరేజ్ కాగా మరొకటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో తెలుగు సినిమాలో ఈ అందాల తారకు అవకాశం దక్కించి. క సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం కే ర్యాంప్ లో ఈ ముద్దుగుమ్మకు కథానాయికగా అవకాశం లభించింది. దీంతో ఈ బ్యూటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంటోన్న ఆమె మరెవరో కాదు యుక్తి తరేజా. నాగ శౌర్య నటించిన రంగబలి మూవీతో తెలుగు సినిమాకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ మార్కో సినిమాతో పాన్ ఇండియా ఫేమస్ అయ్యింది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు ఓ రేంజ్ లో ఫాలోయింగ్ ఉంది. తను షేర్ చేసే గ్లామర్ ఫొటోస్, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది.

భారీ బడ్జెట్ కారణంగానే తెరకెక్కించలేకపోతున్నా

'క్రిష్-4'పై దర్శకుడు కామెంట్స్

హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కిన 'క్రిష్' సిరీస్ సినిమాలు మంచి ప్రేక్షకాదరణతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించాయి. ఇప్పటికే విడుదలైన మూడు భాగాలు భారీ విజయాన్ని అందుకోగా నాలుగో భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే దీని ఆలస్యానికి కారణాన్ని తాజాగా దర్శకుడు రాకేష్ రోషన్ వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈ చిత్రాన్ని 12 ఏళ్ల నుంచి తెరకెక్కించలేకపోతున్నట్లు చెప్పారు. 'క్రిష్–4' కోసం ప్రేక్షకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. కానీ, మేము ఎంత ప్రయత్నించినా బడ్జెట్ సమకూరడం లేదు. అందుకే ఇది ఆలస్యమవుతోంది. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలి. ఒకవేళ నేను బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుంది. అంతేకాదు.. ప్రస్తుతం ప్రపంచం చాలా చిన్నదిగా మారిపోయింది. అరచేతిలో ఉండే సెల్‌ఫోన్‌లో మొత్తం తెలిసిపోతోంది. ఈ రోజుల్లో పిల్లలు కూడా ఎంతోమంది సూపర్‌హీరోల చిత్రాలను చూస్తున్నారు. అలాంటప్పుడు మనం చిన్న తప్పు చేసినా వారి నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే మరింత జాగ్రత్తగా దీన్ని తీయాలి. హాలీవుడ్‌లో సూపర్ హీరో డ్రామాలు భారీ బడ్జెట్‌తో రూపొందిస్తారు. అది మనకు సాధ్యం కాదు. అంత ఖర్చులు భరించలేం. వారు రూ.1000తో సినిమా తీస్తే.. మనం అదే సినిమాను రూ.4కు తీయాలి. నిర్మాతలు బడ్జెట్‌పై కాకుండా మంచి కథలపై దృష్టి పెట్టాలి" అని దర్శకుడు రాకేష్ రోషన్ చెప్పారు. ఇక క్రిష్ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

ఐటెం సాంగ్‌లో శ్రియ

యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. మే నెలలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు. దాదాపు ఆరేళ్ళ తర్వాత సలార్ సినిమాతో సూపర్ హిట్ ఆ అందుకున్నాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మరో హీరోగా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించాడు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ కల్కి సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన కల్కి సినిమా ఏకంగా వెయ్యికోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైనప్ చేశారు. ఇక ప్రభాస్ లైనప్ చేసిన సినిమాల్లో సలార్ 2, కల్కి 2, రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలను లైనప్ చేశారు. ఇదిలా ఉంటే ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సెలబ్రెటీలందరూ ప్రభాస్ ను తెగ పొగిడేస్తుంటారు. ప్రభాస్ మంచితనం గురించి.. ప్రభాస్ పంపించే ఫుడ్ గురించి ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసలు కురిపించారు. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి. అతనికి చిన్న చిన్న ఆనందాలు ఎక్కువ ఇష్టం. స్టార్ డమ్ గురించి అస్సలు పట్టించుకోడు. సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉంటాడు. ఇన్ స్టా గ్రామ్ లో ప్రభాస్ అకౌంట్ నుంచి షేర్ అయ్యే పోస్ట్ లు కూడా ప్రభాస్ షేర్ చేసేవి కాదు. ఈ మాట చెప్పి మీ అందరినీ నిరాశ పరిచినందుకు క్షమించండి అని అన్నారు పృథ్వీరాజ్.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463